teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 146 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 21 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అక్టోబర్‌లో ఆన్‌లైన్ వ్యాక్సిన్

**పోర్టల్ యువిన్ ను ప్రారంభించునున్నట్లు మంత్రి జెపి నడ్డా ప్రకటన**

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్‌లో ఆన్‌లైన్ వ్యాక్సిన్ నిర్వహణ పోర్టల్ యువిన్ ను ప్రారంభిస్తారని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా శుక్రవారం ప్రకటించారు. అది ప్రస్తుతం పైలట్ ప్రాతిపదికపై నడుస్తున్నదని మంత్రి తెలిపారు. గర్భిణులు, జననం నుంచి 17వ ఏట


మిగతా 2 లో






## మోడల్ స్టడీస్ పూర్తికాకముందే
# కాళేశ్వరం నిర్మాణం

మూడు బ్యారేజీలపై రీసెర్చ్ ఇంజినీర్ల క్లారిటీ
నీళ్లు స్టోరేజ్ చేయడం వల్లే మేడిగడ్డ డ్యామేజీ
వరద వచ్చినప్పుడు గేట్లు ఎత్తడంలో నిర్లక్ష్యం
ఓపెన్ కోర్టులో ప్రశ్నించిన కాళేశ్వరం కమిషన్



**మోడల్ స్టడీస్ పూర్తి కాకముందే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రీసెర్చ్ ఇంజినీర్లు కమిషన్ ఎదుట ఒప్పుకొన్నారు. నిర్మాణానికి ముందు, మధ్యలో, తర్వాత కూడా మోడల్ స్టడీస్ చేశామని తెలిపారు. అయితే మోడల్ స్టడీస్ పూర్తి కాకముందే పనులు మొదలయ్యాయని వివరించారు.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): మోడల్ స్టడీస్ తర్వాత బఫెల్ బ్లాక్ లో మార్పులు సవరణలు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని అన్నారు. మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు డ్యామేజీ కావడానికి నీళ్ల స్టోరేజీ చేయడమే ప్రధాన కారణమని కమిషన్ కు తెలిపారు. వరద ఎక్కువగా వచ్చినప్పుడు గేట్లను

మిగతా 2 లో

## హైడ్రాకు విస్తృత అధికారాలు

ఖరీఫ్ సీజన్ నుంచే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్
తెలంగాణ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చలు





హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం మంత్రివర్గం సమావేశమైంది. ఈ భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**మంత్రివర్గ కీలక నిర్ణయాలు:**

మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరును, తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును, ఇండియన్

మిగతా 2 లో

## అతి త్వరలో బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్

పైలెట్ ప్రాజెక్టుగా బండ్లగూడ, దిల్‌సుఖ్‌నగర్ డిపోల్లో అమలు




.. వివరాలు 2లో



## చంద్రయాన్ 4కు కేంద్ర కేబినేట్ ఆమోదం

**ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడి**

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): చంద్రయాన్ 4కు సంబంధించి ఇంజనీరింగ్ వర్క్స్ పూర్తి అవ్వడంతో కేంద్ర కేబినేట్ ఆమోదం పొందామని ఇస్రో చీఫ్ సోమనాథ్ అన్నారు. కర్ణాటకలోని బెంగళూరులో జరిగిన

మిగతా 2 లో

## గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తాం

వర్క్‌ప్లేస్‌లో మహిళలను వేధిస్తే సహించేది లేదు
సేఫ్టీ కోసం టీసేఫ్‌యాప్ తెచ్చాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తామన్నారు మంత్రి సీతక్క. వ్యాపారులు కేవలం పట్టణ ప్రాంతాల్లోనే పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారు. రూరల్ ఏరియాల్లో కూడా పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించాలని కోరారు. మహిళలకు పరిశ్రమల్లో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే

మిగతా 2 లో



## స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట

హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం
నీట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు ప్రభుత్వం అంగీకారం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పింది. కాగా, స్థానికత వ్యవహారంపై హైకోర్టు

మిగతా 2 లో




## తిరుపతి లడ్డు "కల్తీ" పై నివేదిక కోరిన కేంద్రం

**కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా**

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తిరుపతి లడ్డూలో కల్తీ ఆరోపణలపై కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

మిగతా 2 లో



## అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలు

**నిజాలను నిగ్గు తేల్చాలని కేంద్రానికి కేటీఆర్ లేఖ**



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతున్నదని, జోక్యం చేసుకుని నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, టోచన్ సాహూలకు శుక్రవారం లేఖలు రాశారు. అమృత్ టెండర్లలోని

మిగతా 2 లో

## రాష్ట్రంలో రాగల మూడురోజులు వర్షాలు

**హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్

మిగతా 2 లో



## సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

**ఒక్కో కార్మికుడికి లక్షా 90వేల బోనస్ ప్రకటన**

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): సింగరేణి కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. చరిత్రలో తొలిసారి కార్మికులకు పెద్ద మొత్తంలో ఒక్కో కార్మికుడికి లక్షా 90వేల బోనస్ ప్రకటించింది. సింగరేణి లాభాల్లో కార్మికులు

మిగతా 2 లో

## ఆరోగ్యమిత్రల వేతనాలు పెంచుతాం

డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పదోన్నతి కల్పిస్తాం
ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హామీ
సమ్మె విరమిస్తున్నట్టు ఆరోగ్య మిత్రలు ప్రకటన




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఆరోగ్యమిత్రల వేతనాలు పెంచుతామని, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పదోన్నతి కల్పిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హామీ ఇచ్చారు. దీంతో మూడు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్టు ఆరోగ్య మిత్రలు ప్రకటించారు. ఈ మేరకు సీఐటీయూ

మిగతా 2 లో

# అతి త్వరలో "బస్సుల్లో" డిజిటల్ పేమెంట్స్




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఆ ఎఫెక్ట్‌తో నిత్యం బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య రెండింతలు అయింది. ఈ క్రమంలో ప్రయాణికులు, సిబ్బందికి మధ్య గొడవలు తలెత్తుతున్నాయి. మరోవైపు కండక్టర్లు, డ్రైవర్లపై ప్యాసింజర్లు భౌతికదాడులకు తెగబడుతున్నారు. ఇక టికెట్ కొనుగోలు చేసి ప్రయాణించే పురుషులు సీట్లు దొరక్క అష్టకష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా కండక్టర్లు టికెట్లు ఇచ్చే సమయంలో ప్రయాణికులు ఇస్తున్న పెద్ద నోట్లతో సమస్య తలెత్తుతోంది. మరోవైపు అందరూ చిల్లర లేకుండానే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. దీంతో చేసేదేమి లేక కండక్టర్లు వారికి టికెట్లు ఇచ్చి ఆ టికెట్ వెనకాలే తిరిగి ఇచ్చే డబ్బులు రాసి ఇస్తున్నారు. ఈ పరిణామంతో ప్రయాణికులు, కండక్టర్లకు మధ్య నిత్యం పంచాయితీలు తలెత్తుతూనే ఉన్నాయి. ఇక మీదట ఆ సమస్యల చెక్ పెడుతూ టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్‌ను అతి త్వరలోనే అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఇప్పటికే బండ్లగూడ, దిల్‌సుఖ్‌నగర్ డిపోల్లో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ పేమెంట్స్‌ను అమలు చేయగా ఆ ప్రయోగం విజయవంతమైంది. ఇక ఫోన్ పే, గూగుల్ పే, స్కాన్ సిస్టమ్, క్రెడిట్, డెబిట్ కార్డులతో అన్ని రకాల డిజిటల్ పేమెంట్స్‌ను ఆర్టీసీ బస్సుల్లో అనుమతించాలని ఆర్టీసీ ఎండీ సూచనాప్రాయంగా చెప్పినట్లుగా సమాచారం. ప్రస్తుతం కండక్టర్లు వాడుతున్న టిమ్ మిషన్ల స్థానంలో రాష్ట్రం వ్యాప్తంగా కండక్టర్లకు ఆటోమెటిక్ ఫెయిర్ కలెక్షన్ సిస్టమ్ మిషన్లను ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది.

## చంద్రయాన్ 4కు కేంద్ర కేబినేట్ ఆమోదం

**మొదటి పేజీ తరువాయి**

స్పేస్ ఎక్స్ పో 2024లో ఆయన పాల్గొన్నారు. చంద్రయాన్-3 మిషన్ లక్ష్యంలో మూన్ పై ఉపగ్రహం సురక్షితంగా ల్యాండ్ చేయడం మాత్రమేనన్నారు. ఇక ఇప్పుడు చంద్రయాన్ 4లో భాగంగా ఉపగ్రహం సేఫ్ ల్యాండ్ అయి తిరిగి భూమికి తీసుకొస్తామని సోమనాథ్ వివరించారు. దీని కోసం శాటిలైట్స్ డబుల్ అవుతాయన్నారు ఆయన. సరిపడా ప్రయోగ సామర్థ్యం లేదని అందుకే రెండు లాంచ్ లు చేస్తామన్నారు. 2024 చివరిలోగా గగన్ యాన్ ని లాంచ్ చేస్తామని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు.

## స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట

**మొదటి పేజీ తరువాయి**

తీర్పును సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం సవాలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధారిస్తూ.. నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనలను విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదన్నారు. మెరిట్స్‌లోకి వెళ్లే అంత సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు. విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. తదుపరి విచారణ నిమిత్తం ప్రతివాదులందరికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కి హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన ధర్మాసనం తీర్పు చెప్పింది.

## అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి**

అవకతవకలపైన స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా సమాధానం రాలేదన్నారు. కేంద్రం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.1500 కోట్ల టెండర్లను అర్హతలు లేకున్నా సీఎం సొంత బావమరిది సుజన్ రెడ్డికి చెందిన శోధ కంపెనీకి కట్టబెట్టారని ఆరోపించారు. వెంటనే ఈ వ్యవహారంలో కేంద్రం విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని కోరారు. ఈ టెండర్ల తాలూకు సమాచారాన్ని బయటకు పొక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకొన్నదని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ ఎత్తిపోతల కాంట్రాక్టు పనులను సృజన్ రెడ్డి కంపెనీతోపాటు గతంలో ఆరోపణలు చేసిన మేఘ కంపెనీ, కేఎన్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టులు అప్పజెప్పారన్నారు. కేఎన్ఆర్ కంపెనీలో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డికి వాటాలు ఉన్నాయని ఆరోపించారు. ఇది కేంద్ర నిధులకు సంబంధించిన విషయమని, వెంటనే అమృత్ పథకంలో 9 నెలలుగా జరిగిన ప్రతి టెండర్ ని సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ టెండర్లను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అటు టెండర్ల విషయాన్ని కానీ, టెండర్లు దక్కించుకున్న కంపెనీల తాలూకు విషయాన్ని కానీ బయటకి పొక్కకుండా మున్సిపల్ శాఖ డిపార్ట్మెంట్ లతో పాటు ఇతర ఈ టెండరింగ్ వెబ్ సైట్లలోనూ సమాచారం ఉంచకుండా మొత్తం వ్యవహారాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అమృత్ పథకం నిధులలో జరుగుతున్న అవినీతిపైన కేంద్రం విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తో పాటు బీజేపీకి చెందిన నేతలు సైతం చేస్తున్న ఆరోపణలపైన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న అవినీతిలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్ముతారని అన్నారు.

## రాష్ట్రంలో రాగల మూడురోజులు వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## అక్టోబర్‌లో ఆన్‌లైన్ వ్యాక్సిన్


**మొదటి పేజీ తరువాయి**

వరకు పిల్లలకు వ్యాక్సిన్, మందులు వేయడానికి సంబంధించి శాశ్వత డిజిటల్ రికార్డు నిర్వహణ కోసం ఆ పోర్టల్‌ను రూపొందించినట్లు నడ్డా తెలియజేశారు. మోడీ మూడవ ప్రభుత్వ తొలి 100 రోజుల సందర్భంగా విలేకరుల గోష్ఠిలో నడ్డా మాట్లాడుతూ విస్తరించిన ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనలో సాంఘిక, ఆర్థిక ప్రతిపత్తితో నిమిత్తం లేకుండా 70 ఏళ్ల వ్యక్తులు అందరినీ చేర్చనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్‌లో ప్రారంభించనున్న ఆ పథకం దాదాపు 4.5 కోట్ల కుటుంబాలలోని ఆరు కోట్ల మంది పౌరులకు లబ్ధి చేకూరుస్తుందని ఆయన తెలిపారు. మోడీ మూడవ విడత ప్రభుత్వం సాధించిన పలు ఇతర విజయాలను కూడా నడ్డా వివరించారు.

# మోడల్ స్టడీస్ పూర్తికాకముందే కాళేశ్వరం నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి**

ఎత్తకుండా ఫీల్డ్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు చెప్పారు. నీళ్ల నిలువ చేయాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ఇంజినీర్లను ప్రశ్నించింది. అలాగే అన్నారం బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మార్చిన అంశం రీసెర్చ్ ఇంజినీర్ల దృష్టిలో ఉందా? అని ప్రశ్నించింది. 2017 నుంచి 2023 వరకు రీసెర్చ్ టీం ఆధ్వర్యంలో మోడల్ స్టడీస్ జరిపినట్టు వివరించారు. ఓ వైపు నిర్మాణం మరో వైపు రీసెర్చ్ అన్నట్టుగా సాగిందని వివరించారు. ఫ్లడ్ రిలేటివ్ వెలోసిటీని గేట్లు ఎత్తకుండా చేశారని అధికారులు కమిషన్ కు వివరించారు. సెకనుకు 3 నుంచి 6 మీటర్ల వేగాన్ని గేట్లు తక్కువ ఎత్తు ఎత్తి టెస్ట్ చేశారని తెలిపారు. ఆ తర్వాత 15 మీటర్లకు పెంచారని చెప్పారు. దాని వల్లే బ్యారేజీ ముందు టెయిల్ వాటర్ లేక కొట్టుకుపోయిందని తెలిపారు.



టెయిల్ వాటర్ లెవల్ మెయింటేన్ చేయాల్సిన బాధ్యత ఫీల్ట్ ఇంజినీర్లదేనని అన్నారు. మేడారం. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై 12 రిపోర్టులను టీజీఈఆర్ఎల్ జేడీ కమిషన్ కు అందజేసింది.

**విచారణకు ఏడుగురు సీఈలు, అధికారులు**

జలసౌధలో శుక్రవారం కాళేశ్వరం కమిషన్ నిర్వహించిన ఓపెన్ కోర్టుకు ఏడుగురు చీఫ్ ఇంజినీర్లు హాజరయ్యారు. వాళ్లు గతంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ ప్రశ్నించింది. ఇంజినీర్ల తోపాటు అడ్మినిస్ట్రేషన్ అధికారులనూ కమిషన్ ప్రశ్నించింది. ఒక్కొక్కరినీ విడివిడిగా ప్రశ్నించింది. మోడల్ స్టడీస్ పైనే కమిషన్ ప్రధానంగా దృష్టి సారించింది.

# హైడ్రాకు విస్తృత అధికారాలు



**మొదటి పేజీ తరువాయి**

ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును మంత్రిమండలి నిర్ణయించింది.

- హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రాను బలోపేతం చేయడం, వాల్టా చట్టంతో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ బోర్డుకు ఇప్పుడున్న అధికారాలను హైడ్రా కమిషనర్‌కు అప్పగించడం.
- తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్ సిటీ ఏరియా) పరిధిలో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాలాలన్నీ పరిరక్షించే బాధ్యతలను హైడ్రా తీసుకుంటుంది.
- కోర్ అర్బన్ రీజియన్‌లో జీహెచ్ఎంసీతో పాటు 27 అర్బన్ లోకల్ బాడీస్, 51 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో హైడ్రా కమిషనర్‌కు అవసరమైన అధికారాలు కల్పించేలా చట్ట సవరణకు కేబినేట్ ఆమోదం.
- కోర్ అర్బన్ సిటీలోని అన్ని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా సీసీ కెమెరాలతో నిఘా పెట్టి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయడం.
- హైడ్రాకు అవసరమైన దాదాపు 169 మంది అధికారులు, 946 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వివిధ విభాగాల నుంచి డిప్యూటేషన్ మీద నియమించుకునేందుకు అనుమతి.
- ఖరీఫ్ సీజన్ నుంచే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్.
- రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్మెంట్ ఖరారు చేసేందుకు ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధ్వర్యంలో 12 మందితో కమిటీ ఏర్పాటు.
- ప్రస్తుతం అమల్లో ఉన్న పోలీస్ ఆరోగ్య భద్రత స్కీమును ఎస్పీఎఫ్‌కు కూడా వర్తింపజేయడం.
- తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌కు భూమి కేటాయింపు.
- ఖమ్మం జిల్లా ఎర్రపాలెం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు 58 ఎకరాల భూమి కేటాయింపు.
- ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు.
- రాష్ట్రంలో కొత్తగా అనుమతి పొందిన 8 మెడికల్ కాలేజీలకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించిన దాదాపు 3 వేల పోస్టుల మంజూరు
- ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులను రెండేండ్లలో పూర్తి చేసి నల్గొండ జిల్లాలో 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించి రైతుల చిరకాల కోరికను నెరవేర్చడం.
- కోస్గి ఇంజనీరింగ్ కాలేజీకి, హకీంపేటలో జూనియర్ కాలేజీకి అవసరమైన పోస్టులు మంజూరు.

# గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

సమాజంలో అంతరాలు తగ్గుతాయన్నారు. ఎవరి మీద ఆధారపడకుండా కష్టాన్ని నమ్ముకున్న మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు మంత్రిగా పట్టుదలతో ప్రజలకు సేవ చేస్తున్నానని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు తక్కువ అనే ఆలోచన నుంచి బయటకు రావాలని మంత్రి కోరారు. శుక్రవారం మాదాపూర్‌లోని టెక్ మహీంద్రా క్యాంపస్‌లో సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్‌సదస్సును సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజ సృష్టికర్తలు అని అన్నారు. సమాజంలో మహిళలను చిన్నచూపు చూసే మెంటాలిటీ ఉంది. అందుకే మహిళలు ఇంకా వెనకబడే ఉన్నారు. ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా పురుషులే గొప్ప అనే భావన ఉంది. ఆదివాసీ మహిళకు పంచాయతీ రాజ్ శాఖను ఇచ్చారు. 13 వేల గ్రామపంచాయతీలు, రెండు కోట్ల మంది ప్రజలకు సేవ చేసే బాధ్యత వచ్చింది. అందుకే బాధ్యతగా పనిచేస్తున్నానన్నారు మంత్రి సీతక్క. మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మాపై ఉంది. వర్క్ ప్లేస్‌లలో మహిళలకు భద్రత లేదు సమస్యలపై వెంటనే ప్రశ్నించడం నేర్చుకోవాలి. ఎదురవుతున్న సవాళ్లను మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు మంత్రి సీతక్క. మహిళల సమస్యల పరిష్కారానికి మరిన్ని చట్టాలు తీసుకొస్తామన్నారు మంత్రి సీతక్క. గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తామన్నారు మంత్రి సీతక్క. వ్యాపారులు కేవలం పట్టణ ప్రాంతాల్లోనే పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారు.. రూరల్ ఏరియాల్లో కూడా పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించాలని కోరారు. మహిళలకు పరిశ్రమల్లో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే మహిళా పారిశ్రామిక వేత్తలను మా ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు మంత్రి సీతక్క. మహిళల భద్రత, సాధికారత లక్ష్యంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళ భద్రతకోసం టీసేఫ్ యాప్ ను తీసుకువచ్చామన్నారు. యంగ్ ఇండియాలో నిరుద్యోగం పెద్ద సవాల్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు మంత్రి సీతక్క.

# గోరక్‌పూర్- మహబూబ్‌నగర్ మధ్య ప్రత్యేక రైళ్లు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. గోరక్‌పూర్ - మహబూబ్‌నగర్ మధ్య ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లను అక్టోబర్‌లో నడిపిస్తున్నట్లు పేర్కొంది. గోరక్‌పూర్ %-% మహబూబ్‌నగర్ (05303) మధ్య అక్టోబర్ 12, 19, 26 మధ్య ప్రతి శనివారం ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని చెప్పింది. ఇక మహబూబ్‌నగర్ %-% గోరక్‌పూర్ (05304) మధ్య అక్టోబర్ 13, 20, 27 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడుస్తాయని పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు పేర్కొంది. రైలు జడ్చర్ల, షాద్‌నగర్, ఉమ్దానగర్, కాచిగూడ, మల్కాజ్‌గిరి, రామగుండం, బెల్లంపల్లి, నాగ్‌పూర్, ఇటార్సీ, భోపాల్, ఝాన్సీ, ఒరై, కాన్పూర్ సెంట్రల్, ఐష్‌బాగ్, బస్తీ స్టేషన్ల మీదుగా గోరక్‌పూర్‌కు రైలు చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది. ప్రయాణికులు ప్రత్యేక రైళ్లను వినియోగించుకోవాలని కోరింది.

## తిరుపతి లడ్డు "కల్తీ" పై నివేదిక కోరిన కేంద్రం

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ, ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నివేదిక కోరినట్లు చెప్పారు. ప్రభుత్వం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లేవనెత్తిన తిరుపతి దేవస్థానం లడ్డూలలో జంతు కొవ్వు ఉందనే అంశం తీవ్రమైన విషయమని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జోషి మీడియాతో మాట్లాడుతూ, ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడే వారిని విడిచిపెట్టబోమని అన్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు చెందిన సెంటర్ ఆఫ్ ఎనాలిసిస్ అండ్ లెర్నింగ్ ఇన్ లైవ్‌స్టాక్ అండ్ ఫుడ్ లడ్డూల తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు నిర్ధారించింది.

## సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

**మొదటి పేజీ తరువాయి**

ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా బోనస్ ఇచ్చింది. 2023-24 ఏడాదిలో సింగరేణి సంస్థనుంచి 4వేల 701 కోట్ల లాభం వచ్చింది. ఇందులో 2వేల 289కోట్లు సింగరేణి విస్తరణకు పెట్టుబడిగా పెట్టాం 796కోట్ల లాభాలను కార్మికులకు పంచుతున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సింగరేణిలో మొత్తం 41వేల 837 మంది పర్మినెంట్ ఉద్యోగులున్నారు. వీరితోపాటు కాంట్రాక్టు వర్కర్లుగా 25వేల మంది పనిచేస్తున్నారు. సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటించింది రాష్ట్రప్రభుత్వం. ఎప్పుడు లాభాలు వచ్చినా పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే బోనస్ ఇచ్చేవారు. ఈసారి ఫస్ట్ టైం సింగరేణి చరిత్రలో మొదటిసారిగా మానవతా దృక్పథంతో కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టీ చెప్పారు. ఒక్కొక్కరికిగా రూ. 5వేల బోనస్ ప్రకటించారు. దసరా పండగ కంటే ముందే బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్ లో లాభాలతోపాటు సింగరేణి వ్యవస్థ తర్వాత తరానికి ఉపయోగపడే విధంగా రామగుండంలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయించారు. రామగుండంలో వెయ్యి మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ 500 మెగావాట్ల పంప్ స్టోరేజ్ ఏర్పాటు చేయనున్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ కు సంబంధించి జైపూర్ లో కూడా విస్తరించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. టీఎస్ జెన్ కో కలిసి జాయింట్ వెంచర్‌గా మరో ప్రాజెక్టు ను ఏర్పాటు చేయనున్నారు.

## ఆరోగ్యమిత్రల వేతనాలు పెంచుతాం

**మొదటి పేజీ తరువాయి**

నాయకుడు భూపాల్ నేతృత్వంలోని ఆరోగ్య మిత్రలు శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజ నర్సింహాను కలిసి చర్చలు జరిపారు. దశాబ్ద కాలంగా తక్కువ వేతనాలకు తాము పనిచేస్తున్నామని, వేతనాలు పెంచి తమను ఆదుకోవాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు రూ.15,600 చొప్పున చెల్లిస్తున్నారని, రూ.22 వేలకు పెంచాలని ఆరోగ్య మిత్రలు కోరారు. అధికారులతో చర్చించిన మంత్రి రూ.19,500లకు వేతనాలను పెంచేందుకు అంగీకరించారు. అలాగే, ఆరోగ్య మిత్రలకు డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పదోన్నతి కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. హెల్త్ కార్డులు, ఇతర డిమాండ్లపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే సమ్మె విరమిస్తున్నామని ప్రకటించారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సీఈవో విశాలక్షి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తీన్మార్

తెలుగు దినపత్రిక


## జమిలీ ఎన్నికలకు మరో రెండు అడుగులు

జమలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ సవరణలు తప్పనిసరి అయిన దశలో.. పార్లమెంటు ఉభయసభలతో పాటు రాష్ట్ర అసెంబ్లీలు కూడా ఆమోదించాల్సి ఉంటుంది. రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో మూడించ రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం. ప్రస్తుతం లోక్‌సభలో భాజపా బలం చూస్తే.. ఎన్డీయే పక్షాలతో పాటు ఇతర పక్షాల ఎంపీలు కూడా కొందరు సహకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 293 కాగా.. రాజ్యాంగ సవరణ కోసం 362 మంది ఎంపీల మద్దతు అవసరం. ఇదే విధంగా రాజ్యసభలో ఎన్‌డీఏ బలం 121 కాగా.. రాజ్యాంగ సవరణలు చేపట్టాలంటే 164 మంది సభ్యుల మద్దతు ఉండాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల మాటలకూ గౌరవం ఉంటుంది కాబట్టి.. రాజ్యాంగ సవరణకు సగం రాష్ట్రాల అసెంబ్లీలు అనుమతించాలి. అంటే దాదాపు 14కి పైగా రాష్ట్రాలు ఆమోదం తెలపాలి. ప్రస్తుతం దేశంలో భాజపా సొంతంగా 13 రాష్ట్రాల్లో.. కూటమిగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉండడం కలిసి వచ్చే అంశం. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను చట్ట సభలు అంటాం. పార్లమెంటులో దేశానికి సంబంధించిన చట్టాలు చేస్తే.. అసెంబ్లీల్లో ఆయా రాష్ట్ర ప్రజల కోసం చట్టాలు చేస్తాయి. చట్ట సభల్లో చట్టాలు చేసే అధికారం అధికార పార్టీకి ఉంటుంది. అంటే ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అన్నమాట. ప్రస్తుతం మన దేశంలో పది వరకు జాతీయ పార్టీలు.. వందకుపైగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. జాతీయ పార్టీలు ఇటు పార్లమెంటు, అటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు మాత్రం రాష్ట్రాలకే పరిమితం. స్థానిక సమస్యలు, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయి. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు అధికారం చేపట్టాయి. అయితే.. తాజాగా కేంద్రం త్వరలో అమలు చేయబోతున్న జమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు పెను ముప్పుగా మారబోతున్నాయా అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు.నేషన్.. వన్ ఎలక్షన్ నినాదాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చాలాకాలంగా ప్రజల్లో చర్చ జరిగేలా చేసింది. తర్వాత దీనిని ఆచరణలో పెట్టేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటి దాదాపు ఏడాదిపాటు దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించింది. జమిలి ఎన్నికలపై అన్ని పార్టీల అభిప్రాయం తీసుకుంది. ఇక జమిలి ఎన్నికలతో కలిగే ప్రయోజనాలు, నష్టాలను కూడా పరిశీలించింది. ఎన్నికలతో నష్టం కన్నా లాభమే ఎక్కువగా ఉండడంతో ఈమేరకు నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదించింది.రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ లేదు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుకు ఆమోదం లభిస్తుందా అన్న చర్చ జరుగుతోంది. ఎన్డీఏ కూటమిలో ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు అయిన టీడీపీ, జేడీఎస్ కీలకంగా ఉన్నాయి. వీటితోపాటు జేడీయూ, అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందాలంటే 270 ఎంపీల మద్దతు అవసరం బీజేపీకి ప్రస్తుతం 235 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఇక రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి. ఎన్డీ పక్షాలు మద్దతు తెలిపితే బిల్లు ఆమోదం పెద్ద కష్టం కాదు.పార్లమెంటులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొంది రాజ్యాంగ సవరణ ప్రక్రియ పూర్తయితే 2029లోనే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అదే జరిగితే ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా నష్టపోతాయి. కేబినెట్ ఆమోదించిన రామ్‌నాథ్ కోవింద్ నివేదిక మేరకు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు కేంద్రం బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అంతకన్నా ముందు ఈ నివేదికను న్యాయ మంత్రిత్వ శాఖ ముందు 110 రోజులు ఉంచాలని కేంద్రం నిర్ణయించింది. దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులను, సంపదను ఆదా చేయడంతోపాటు అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని కేంద్రం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికలో పేర్కొంది. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి జమిలి ఎన్నికలు దోహదపడతాయని తెలిపింది.ఇదిలా ఉంటే.. కేంద్ర కేబినెట్ ఆమోదించిన రామ్‌నాథ్ కోవింద్ నివేదికలో ఏముంది అన్న చర్చ ఇప్పుడు జరుగుతోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ.. తన నివేదికలో జమిలి ఎన్నికలకు సమగ్ర రోడ్ మ్యాప్ రూపొందించింది. మొదటి విడతగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. తర్వాత వంద రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని సిఫారసు చేసింది. ఇందుకు రాజ్యాంగంలోని ఆర్టిక్ 18ని సవరించాలని సూచించింది. దీంతో రాష్ట్రాల అసెబ్లీల ఆమోదం అవసరం లేకుండానే ఎన్నికలు నిర్వహించే అవకాశం కలుగుతుందని తెలిపింది. ఈమేరకు రాజ్యాంగ సవరణలను పార్లమెంటులో ఆమోదం పొందాల్సి ఉంటుందని పేర్కొంది. రాష్ట్రాల ఎన్నికల అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం సంప్రదింపులు జరిపి కామన్ ఓటరు జాబితా, ఓటరు గుర్తింపు కార్డులను రూపొందించాలి.ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుంది. మున్సిపాలిటీ, పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను రాష్ట్రాల ఎన్నికల కమిషన్‌లు చూసుకుంటున్నాయి. జమిలి ఎన్నికల్లోనూ ఇదే విధానం కొనసాగించాలి.జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వలన ప్రాంతీయ పార్టీలకన్నా.. జాతీయ పార్టీలవైపే ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం

### మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా

ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని నూర్ మజీద్ ప్రాంగణంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పట్టణ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆత్మకూరు పట్టణ యువకులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు పలు సందర్భాలలో రక్తదానం చేయుటకు ముందుండాలని రక్తహీనతతో బాధపడుతున్న రక్తదాతలకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారికి భరోసా కల్పించాలని అనారోగ్యానికి బారిన పడిన రోగులకు సహాయ సహకారాలు అందించాలని ఈ శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందించారు. తదనంతరం మైనార్టీ నాయకులు అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పర్వదినం




సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పట్టణ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చూపించిన శాంతి మార్గంలో నడవాలని పేదలకు సహాయ సహకారాలు అందించాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు హైమద్ బిన్ అమీర్ మత పెద్దలు అమీర్ మోషన్ షబ్బీర్ అబ్దుల్ కలీం మౌలానా అబ్దుల్ అలీమ్ నావీద్ మహమూద్ జావిద్ ఇమ్రాన్ రియాజ్ ఫిరోజ్ అఖీల్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపాలి

### సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇచ్చిన వారందరికీ పొజిషన్ చూపించాలని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ చౌరస్తా నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎండి మహమూద్ సిపిఎం మండల కార్యదర్శి %ా%.రాజు.అజయ్. బుచ్చన్న లు మాట్లాడుతూ గత 2008లో సర్వేనెంబర్ 281/2 నుంచి 288/2 వరకు 16ఏక రాలు 1200 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 70 చదరపు గజాల చొప్పున పట్టాలు పంపిణీ చేసి అంతటితో చేతులు దులుపుకున్నారని విమర్శించారు. పట్టాలిచ్చిన స్థలాన్ని చదును చేసి హద్దురాళ్ల ను ఏర్పాటు చేసి లబ్ధిదారులందరికీ పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి హాయంలో ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం నందు సభను ఏర్పాటు చేసి లబ్ధిదారులందరికీ పట్టాల పంపిణీ చేసిన అధికారులు పొజిషన్ చూయించడంలో విఫలమయ్యారని దయబట్టారు. ప్లాట్ల కేటాయించిన స్థలంలో కొంత భాగం ఆత్మకూరు మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను




ఏర్పాటు చేయడం అని విమర్శించారు. వెంటనే అక్కడి నుండి చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించి. రెవెన్యూ అధికారులు వాస్తవంలో రి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో నైనా సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలం అయ్యారని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే. తాసిల్దార్ లు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండీ ఎండి ఇస్మాయిల్ రాములు వెంకటేష్. తిరుపతి, గాయసుద్దీన్, శ్రీను, సాయులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ





పాలకీడు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, భవానిపురం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్య పర్యవేక్షణలో మ్యాక్స్ కేర్ హాస్పిటల్స్, మిర్యాలగూడ డాక్టర్ల చే సామాన్య వ్యాధులు, ఎముకల వ్యాధులు, పిల్లల వ్యాధులకు శుక్రవారం ఉచితంగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంను సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్ శ్రీనివాస రాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్ నాగ మల్లేశ్వర రావులు ప్రారంభించారు. వైద్య శిభిరంనకు సమీప గ్రామాల నుండి విచ్చేసిన సుమారు 300 మందిని ఉచితంగా పరీక్షించి,

ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మరియు వైద్య శిబిరంనకు వచ్చిన వారి సౌకర్యార్థం అల్పాహారం, నీళ్ళు లాంటి తదితర వసతులను కల్పించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల ప్రజలందరు డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియ చేసారు.

# గణిత విభాగ ఇన్చార్జి అధిపతిగా డా. టి. నాగయ్య నియామకం

హన్మకొండ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగం ఇన్చార్జి అధిపతిగా డాక్టర్ టి నాగయ్యను నియమిస్తూ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ జ్యోతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ టి నాగయ్య గత 14 సంవత్సరాలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్గా గణిత విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరు మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టు తో పాటు పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో 30 పరిశోధన పత్రాలు సమర్పించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గల ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ సోసైటీ ఫర్ మ్యాథమెటికల్ సైన్స్ కి ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా పని చేశారు. ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయ పోటీపరీక్షల





సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన వీరిని ఆర్ట్స్ కళాశాల గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు డాక్టర్ రవికుమార్ బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మరియు అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ బాబు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో తపస్ నమోదు సభ్యత్వ కార్యక్రమం

ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని పాఠశాలలో తపస్ సభ్యత్వము నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా తపస్ సభ్యత్వపు బాధ్యులు అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత చాలా ఉన్నందున ఎక్కడైతే ఉపాధ్యాయుల కొరత ఉందో అక్కడ విద్యా వాలంటీర్లను నియమించాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వెంటనే పిఆర్సి ని అమలు చేయాలని సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కటకం అరవిందు, మల్లేష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, జన్ను భాస్కర్,



జిల్లా ఉపాధ్యక్షులు అనురాధ, మండల అధ్యక్షులు ఉమశంకర్, కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఐ సేవ కార్యక్రమం



నేరేడుచర్ల, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): స్వచ్ఛత ఐ సేవ 2024 కార్యక్రమం లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఫ్రీడం పార్క్ నందు ఒక్క మొక్క అమ్మ పేరు మీద మొక్క నాటి భాగంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి కార్యాలయ వార్డ్ ఆర్పీలు, అధికారులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండుగ



నేరేడుచర్ల, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): స్థానిక జనాలదిన్నె గ్రామపంచాయతీలో గ్రామస్తులంత ఐక్యమత్యంతో కలిసి ఘనంగా ముత్యాలమ్మ తల్లికి ఈ ఏటమొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఉపసర్పంచి గుండెబోయిన లింగరాజు మరియు తక్కెళ్ళ నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఏటా సాంప్రదాయ బద్ధంగా ముత్యాలమ్మ పండుగకు గ్రామస్తులంత ఐక్యమత్యంతో కలిసి వేట మొక్కలను సమర్పించి పాడి పంటలు ఆయురారోగ్యాలతో గ్రామస్తులంతా సుఖశాంతులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటా రని ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా ఊరి ప్రజలపై ఉంటుందని వారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులలు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి కోపరేటివ్ సొసైటీలో అక్రమాలు

**13 ఏళ్లుగా ఎండిగా కొనసాగుతున్న విద్యాసాగర్ రెడ్డి**

**మహిళా సంఘాల వడ్డీ చెల్లింపులో అవకతవకలు**

**స్త్రీ నిధి బీసీ (బ్యాంకు మిత్ర) కమిషన్లలో అక్రమాలు**

**ఎండి విద్యాసాగర్ రెడ్డి పై విచారణకు ఆదేశం**



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మహిళ సహకార సొసైటీ స్త్రీనిధి సంస్థలో మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా కొనసాగుతూ వివిధ ఆర్థిక నేరాలకు పాల్పడ్డట్టు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎండి విద్యాసాగర్ రెడ్డి పై అతని అక్రమాలపై విచారణ చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# మూలమల్లలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం





ఆత్మకూరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ భాగంగా గ్రామంలోని వీధి వీధినా చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం డ్రైనేజీల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు.పర్యావరణ పరిశుభ్రత మనందరి బాధ్యతని గ్రామంలోని చెత్త చెదారం తొలగించి స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దుదామని లక్ష్యంతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని పర్యావరణ పరిశుభ్రత గురించి పలు సూచన సలహాలు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, ఆశా వర్కర్లు కవిత, అంగన్వాడి టీచర్లు ప్రభావతి, లక్ష్మీదేవిమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన
- పాఠశాల ఆవరణంలో సంచరిస్తున్న పందులు
- జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ సందర్శించిన పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు

ఆత్మకూర్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రోజు పాఠశాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి ద్వారా ఐదు గదిలో ఒక కిచెన్





షెడ్ పనులకు 95 లక్షల రూపాయలు మంజూరైన ఇప్పటికీ ఒక్క రూపాయి రాక కాంట్రాక్టర్లు పనిని మధ్యలో వదిలేశారు,కనుక పన్నులు నత్తనడక కొనసాగుతున్నాయని ఆ పనులను వెంటనే వేగవంతం చేయాలని విద్యార్థులకు నూతన తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వంట ఏజెన్సీ లతో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు చక్కటి భోజనాన్ని అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని వారు కోరారు. అలాగే పాఠశాల ఆవరణంలోని వాటర్ ట్యాంకు శిథిలా వ్యవస్థకు చేరుకుంది పాఠశాల ఆవరణంలో పందులు మంచినీటి ట్యాంకు వద్ద సంచరిస్తున్నాయి. కావున త్రాగడానికి ఫిల్టర్ వాటర్ మంజూరు చేసి విద్యార్థులకు అందించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు శివ, శంకర్, మణికంఠ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

ములుగు జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోని నంది పహాడ్ గుత్తి కోయ హాబిటేషన్ ను సందర్శించి గిరిజనుల జీవన శైలి విధానాన్ని గుర్చు వారిని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ అండ్ హెల్త్ అంశంలో గిరిజనులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అవసరమవుతాయో అనే అంశాలపై చర్చించారు. అనంతరం భారత్



ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధుల తో కలెక్టర్ తన చాంబర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ విషయంలో గుత్తి కోయ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలను త్వరలోనే పంపిస్తామని తెలిపారు.

# గురుకుల టెండర్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

హనుమకొండ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో ప్రొవిజినల్ టెండర్లు లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, న్యూ శాయంపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల వరంగల్ రీజినల్ కార్యాలయంలో ఆర్సిఓ రాజకుమార్ కు వినతిపత్రం అందజేశారు. గురుకులంలో విద్యార్థులకు సరఫరా చేసే ప్రొవిజినల్ టెండర్లు అనేక అక్రమాలు జరిగాయని, కొంతమంది బడా కాంట్రాక్టర్లకే గత కొన్ని సంవత్సరాలు కాంట్రాక్టు రావడం అనేక అనుమానాలకు తావిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన వస్తువులను అందించకుండా నాసిరకమైన వస్తువులను అందించడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని, ప్రొవిజినల్ తో పాటు కూరగాయల టెండర్ల కూడా నాణ్యతలేనివి అందిస్తున్నారని, చికెన్, మటన్ గుడ్ల పరిమాణం పాటించడం లేదని, వాకింగ్ ఫ్రూట్స్ అదే పరిస్థితిని తెలిపారు. కాంట్రాక్టర్లు విద్యార్థుల కడుపును కొడుతున్నారని, ప్రభుత్వం నాణ్యమైన వస్తువులను సరఫరా



చేయమని చెప్తుంటే, వాళ్లు మాత్రం నాసిరకమైన వస్తువులను అందిస్తూ దోచుకుంటున్నారని దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సిఎంఆర్ డెలివరిని త్వరిత గతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): మిల్లర్లు సిఎంఆర్ డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసి కార్యాలయపు కాన్ఫరె న్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌర సరఫరాల అధికారులతో సిఎంఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సిఎంఆర్ డెలివరిని త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం ఈ నెల 30 వ తేదీ వరకు సమయం ఇచ్చిందని



పెండింగ్ సిఎంఆర్ డెలివరిని పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని నిర్ణీత సమయానికి సిఎంఆర్ డెలివరి పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సిఎంఆర్ డెలివరి చేయని మిల్లులకు ఖరీఫ్ ధాన్యాన్ని కేటాయించడం జరగదని పేర్కొన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు తప్పనిసరిగా మార్కెటింగ్ లైసెన్సులు పొందాలని లేని యెడల మిల్లులు ట్యాగింగ్ చేయడంలో ఇబ్బందులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాలసంస్థ మేనేజర్ రాములు, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం గుట్టపై కాకతీయుల రాతి కట్టడాలు అద్భుతం

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): దట్టమైన అటవీ ప్రాంతంలో దుర్గం గుట్టపై ఉన్నా కాకతీయుల భారీ రాతి కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట్ మండలం దట్టమైన అడవిలో ఉన్న దుర్గం గుట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ దట్టమైన అటవీ ప్రాంతంలో ట్రెకింగ్ చేస్తూ దుర్గం గుట్టపై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలను పరిశీలించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత రాతి కట్టడాల చరిత్ర అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్కు అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్



పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గం గుట్ట మరియు బ్లాక్ బెర్రీ ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గగుట్ట చుట్టూ పై భాగం లో రైలింగ్ ఏర్పాటు చేయాలని, బ్లాక్ బెర్రీ ఐలాండ్ లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా అంశాలను ఏర్పాటు చేయాలని, చరిత్ర పర్యాటకులకు వివరించేందుకు గైడ్ ను ఏర్పాటు చేయాలని, క్లాక్ టవర్ వెళ్లే మార్గంలో చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు సవరణలో భాగంగా ఇంటింటి సర్వే

**గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు**

**రాష్ట్ర ఉప ప్రధాన ఎన్నికల అధికారి హరిసింగ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో బాగంగా ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దిష్ట గడువులో పూర్తిచేసి పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలని రాష్ట్ర ఉప ప్రధాన ఎన్నికల అధికారి హరిసింగ్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా పరిధిలోని భూపాలపల్లి, చిట్యాల, రేగొండ, శాయంపేట, గన్ పూర్ మండలాల్లో బూతు స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరినీ నూతన ఓటర్లుగా నమోదు చేయడం, మరణించిన ఓటరు పేర్లును తొలగించడం ప్రక్రియ యాప్, రిజిస్టర్ లో నమోదులు పరిశీలించారు. బూతు స్థాయి






అధికారుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించి, ఆధార్ కార్డ్, ఫోటోతో సహా ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఉండాలని సూచించారు. సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయాలని తెలిపారు. ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో గుర్తించిన 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను నూతన ఓటరుగా నమోదు చేయాలన్నారు. బూతు స్థాయి అధికారులు ఇంటింటి సర్వేకు ప్రతి ఇంటికి వస్తున్నారని, నమోదులు, మార్పులు, చేర్పులు, మరణించిన వ్యక్తుల సమాచారం ప్రజలు నిష్పక్షపాతంగా సమాచారాన్ని అందించి, తప్పులు లేని పరిపూర్ణమైన ఓటరు జాబితా రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమాదులను పరిరక్షించాలి

- ములుగు రోడ్డు (పెద్దమ్మగడ్డ %శ% రోడ్డు) వద్ద ధర్నా
- మద్దతు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): దళితుల సమాదులను పరిరక్షించాలని ములుగు రోడ్డు (పెద్దమ్మగడ్డ %శ% రోడ్డు) వద్ద దళితులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దళితుల





సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాశ్యత వలన మ్యుటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదన్నారు. ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారు. ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్మూలన చేసేలా సీపీకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి విషయం తెలియజేస్తానని అన్నారు.

# టెన్త్, ఇంటర్, ఓపెన్ ఎగ్జామ్స్ పై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, ఓపెన్ ఎగ్జామ్స్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం, 9 నుండి 12 వరకు, పదవ తరగతి, మధ్యాహ్నం 2.30, నుండి 5.30 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, పదవ తరగతి కి (247) మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ కు (290) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష జరుగు సమయాలలో ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించడం, జిరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో





వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, పోస్టల్, విద్యుత్, మున్సిపల్, మెడికల్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్, ఎన్పీడీసీఎల్ ఎస్సీఈ నరేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురలీధర్, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, టౌన్ సిఐ దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్సరంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అందులో 1.40 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం, 60 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం 187 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, సహకార అధికారి శైలజ, తూనికలు కొలతల అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

### – జిల్లాలో విద్యా, వైద్యం, పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు
### – జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్న గూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు - ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీవిభి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.



# అతి త్వరలో కేటీఆర్ వరంగల్ పర్యటన

### – కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుదాం
### – కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాడుదాం
### –బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీర్



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): కేటీఆర్ తో ప్రత్యేకంగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్) కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ రంజిత్ రావు, శ్రీనివాస్ లు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుదామని అన్నారు. మరీ ముఖ్యంగా రైతు రుణ మాఫీ, రైతు బంధు పూర్తి స్థాయిలో అమలు చేసేంత వరకు కలిసి కట్టుగా రైతుల పక్షాన పోరాడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం పోరాడుదామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేసే వరకు కొట్లాడుదామని అన్నారు. బీసీ కుల గణన అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలిపారు. అతి త్వరలో వరంగల్ పర్యటిస్తానని, పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశమవుతానని అన్నారు

# కాంగ్రెస్ హామీలు చాన్నాడంత - అమలు మూరెడంత

### – మాటలు కోటలు దాడుతున్నాయి – అమలు గడప దాటడం లేదు
### – హామీల అమలుకు కమిటీలతో కాలయాపన
### – కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం మండల కార్యదర్శి



పాలకవీడు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చాంతాడంత హామీ ఇచ్చి ఈనాడు బారెడు హామీలు అమలు చేసి ఎన్నో చేశామని చెప్పటం హాస్యాస్పదమని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీని అమలు పరిచారని కానీ మిగతా హామీలు కొన్ని సంపూర్ణంగా అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. వంట గ్యాస్ పై 500 రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామన్న ప్రభుత్వ మాటలు పేదల అందరికీ అమలు కావడం లేదని ఆయన అన్నారు. రైతుల యొక్క రుణమాఫీ 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ 70% పూర్తి కాలేదని ఆయన వాపోయారు ఇంకా 30 శాతం మంది ఆశలతో ఎదురుచూస్తున్నారని తెల్ల రేషన్ కార్డు నిబంధన లేకుండా వాడిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధాప్య పెన్షన్లు 2000 నుండి 4 వేలకు వికలాంగులకు 6000 పెంచుతామన్న హామీ ఏమైందని అంతేకాకుండా 57 సంవత్సరాలు లోపు ఉన్నటువంటి పేద మహిళలకు ప్రతి ఇంటికి 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు తెల్ల కార్డు కలిగి ఉండి పేద కుటుంబాల్లో ఉన్న మహిళలు ఉన్నత చదువులు చదువుకోవడానికి వారు వెళ్లడానికి ఇస్తామన్న స్కూటీలు ఏమైనాయని ఆయన అడిగారు అర్హులైన పేదలందరికీ తెల్ల కార్డులు ఇస్తామని ప్రకటించిన సర్కార్ మాటలు చెబుతూ రేపు అక్టోబర్ రెండో తారీకు నుండి దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని అందులో కూడా స్పష్టత లేదని ఆయన వాపోయారు. ఇప్పటికీ తెల్ల కార్డు ఉన్నవాళ్లు కూడా దరఖాస్తు చేసుకోవాలా లేదా లేని వారు చేసుకోవాలా అనేది స్పష్టత ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో అన్ని అవసరాల కోసం ఒక దరఖాస్తే రూపొందించామని మీకున్న అవసరాలు అందులో పొందుపరచాలని చెప్పినారని ప్రజలందరూ దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తుల సంగతి ఏమైందని ఆయన ప్రశ్నించారు రైతు బంధు పథకం కింద రైతు భరోసాను పేరు మార్చి పంట సహాయం కోసం ఎకరానికి 15వేల రూపాయలు సహాయం చేస్తామన్న ప్రభుత్వం హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇస్తామని ప్రకటించి సొంత జాగాలో ఉన్నటువంటి వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని ప్రకటించారు ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇక ధరణి దీనివల్ల కెసిఆర్ ప్రభుత్వం వేల ఎకరాలు కేసీఆర్ కుటుంబ సభ్యులు వారి వందిమాగదులు ప్రభుత్వ భూములు కాజేశారని ప్రజలు విశ్వసించారు నమ్మారు మీకు ఓటు వేశారు కానీ ధరణిపై కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నారు. తప్ప పది నెలలు అయినా ఇప్పటికీ రైతుల సమస్యలపై దృష్టి పెట్టలేదని ఆయన అన్నారు ధరణి సమస్యల వల్ల పేద రైతులు అసైన్మెంట్ ల్యాండ్ పొందినటువంటి దళిత వర్గాలు పాసుబుక్కులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధరణిలో ఎలాంటి మార్పులు తేవాలని అనుకుంటున్నారో ఇంకా స్పష్టత ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని హామీల అమలు విస్మరిస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్కు పట్టుతుందని హెచ్చరించారు.

# నూతన టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన మండల కాంగ్రెస్ శ్రేణులు

### ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్ కు నాయకులు



పెబ్బేరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ గాంధీ భవన్ లో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయినా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శుక్రవారం గాంధీ భవన్ లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కలిసి,ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసి ముందుకు నడిపించాలని ఎమ్మెల్యే నూతన టీపీసీసీ అధ్యక్షున్ని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన గ్రామస్తులు...

భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని పూసుగూడెం గ్రామస్తులు రోడ్డెక్కారు..బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్యం మత్తులో కారు నడిపి, విద్యార్థుల ఆటోను డీ కొట్టిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు..మరణించిన విద్యార్థి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని,,గాయపడిన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు..గ్రామంలోని పెద్దలు నుంచి పిల్లలు వరకు ప్రధాన రహదారిపై బైఠాయించటంతో రహదారిపై ఉద్రిక్తత నెలకొంది..

# రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం

### – పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### – కంటి శస్త్ర చికిత్స సేవా విభాగాన్ని త్వరితగతిన ప్రారంభించాలి
### – డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం ప్రశంసనీయం
### – జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి : జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ నాలుగు లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో రెండు లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించిన బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న



ములుగు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు మండలంలోని పత్తిపల్లి గ్రామంలో అజ్మీర రాజేష్ తల్లిగారైన కీ.శే.అజ్మీర కేకా బాయి మూడవ రోజు దిశ దిన కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చిన బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న. ఈ కార్యక్రమంలో బాల బ్రహ్మాచారి కిషన్ మహారాజ్ పట్టేపల్లి మాజీ ఎంపిటిసి నూనవత్ మహేష్, చెంటి, మహేందర్, పవన్, నిరంజన్, మహేష్, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల కొండను బ్రస్టు పట్టించింది మాజీ సీఎం జగన్

### – తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ ఆరోపణలు



పెబ్బేరు, సెప్టెంబర్ 20 (తీన్మార్ న్యూస్): జంతువుల కొవ్వు, చేప నూనెను తిరుపతి లడ్డూ తయారీలో వాడి మన ధర్మం, దేవుడితో ఆడుకున్నారని

తిరుమల కొండను బ్రస్టు పట్టించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ శుక్రవారం ఆరోపించారు. జగన్ ఒక పాపపు ముఖ్యమంత్రి అని ఆయన దుయ్య బట్టారు. ఈ చర్యతో పవిత్రమైన మన సంప్రదాయాలను అవమానించారన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతామన్నారు .జగన్ ఒక పాపపు ముఖ్యమంత్రి. ఇప్పుడు పదవి పోయింది. ఈ విషయంలో బాధ్యులను అరెస్ట్ చేయాలని కోరారు.

# గ్లోబల్ వార్మింగ్ తో విస్తరిస్తున్న డెంగీ

**– ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లిల్లీ మేరి**



సిద్దిపేట: మలేరియా, చికెన్ గున్యా, ఎల్లో ఫీవర్, జికా ఇప్పుడు ప్రపంచాన్ని వణికిస్తున్న వ్యాధులు ఇవే. ఈ వ్యాధులన్నింటికీ మూల కారణం దోమల సంతతి విపరీతంగా పెరిగిపోవడమే. ఇలా దోమలు పెరిగిపోవడానికి, పర్యావరణంలో వస్తున్న మార్పులకి సంబంధం ఉంది. మానవ చరిత్రలో తిమింగలం కంటే ప్రమాదకరమైనది దోమ. దోమలు ప్రపంచ దేశాలకు విస్తరించడానికి, వాతావరణంలో వస్తున్న మార్పులకి సంబంధం ఉందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లిల్లీ మేరి విశ్లేషించారు.

**120 దేశాలకు డెంగీ :**

వాతావరణంలో వస్తున్న మార్పులు దోమల కారణంగా విస్తరించే వ్యాధులు అనే అధ్యయనములో ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న వ్యాధులలో డెంగీ మొదటి స్థానంలో ఉంది. ముఖ్యంగా దక్షిణ యూరప్ దేశాలలో వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పుల కారణంగా దోమలు పెరిగిపోయి డెంగీ వ్యాధి ప్రబలుతుంది. భూమి వాతావరణం వేడెక్కిపోతున్న కొద్ది దోమల సంఖ్య పెరిగిపోతుంది. ఆడ దోమలు గుడ్లు పెట్టడానికి వేడి పరిస్థితులు ఉండాలి. వాతావరణం పొడిబారి పోవడం, కాలం కాని కాలంలో వర్షాలు, అడ్డగోలుగా పట్టణీకరణ వంటి కారణాలతో దోమలు ఎక్కువైపోతున్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్లో దోమల వృద్ధి చెందటానికి అనుకూల వాతావరణంగా ఉంది. 1970 కి ముందు కేవలం 10 దేశాలలో మాత్రమే డెంగీ వ్యాధి ఉండేది. ఇప్పుడు 120కి పైగా దేశాలకు విస్తరించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, కాంబోడియా, చైనా, బాంగ్లాదేశ్, మలేషియా వంటి దేశాల్లో డెంగీ వ్యాధి భాగా విస్తరించింది అని లిల్లీ మేరి పేర్కొన్నారు.

? 220 కోట్లకు బాధితులు: గ్లోబల్ వార్మింగ్ పరిస్థితిల్ని అదుపు చేయలేకపోతే వాతావరణంలో వస్తున్న పలుమార్పుల కారణంగా 2050 సంవత్సరం నాటికి ప్రపంచంలో సగం జనాభా ఉండే ప్రాంతాలలో దోమలు బాగా వృత్తి చెందుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2050 నాటికి డెంగి సహా వివిధ రకాల వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మందికి సోకే అవకాశాలు ఉన్నాయని వారు చెప్తున్నారు. దోమలు మన రక్తం వాసనని పసిగట్టి కుట్టడానికి మీదకు వస్తాయి. ఈ రక్తం వాసనని పసిగట్టకుండా దోమల నివారించడానికి గ్రాఫిన్ ఆక్సైడ్ (జీవో) అనే అతి సన్నని పదార్థంతో తయారుచేసిన రక్షణ కవచాన్ని అమెరికా శాస్త్రవేత్తలు అందుబాటులోకి తేనున్నారు. గ్రాఫిన్ లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. అనుపరిమాణం అంతా సన్నగా ఉంటుంది. రబ్బర్ల సాగే గుణం, ఉక్కు కంటే 200 రెట్లు గట్టిగా ఉంటుంది. రాగి కంటే సులభంగా దేనితోనైనా కలిపేసే అవకాశం కూడా ఉంది. గ్రాఫిన్ తో అభివృద్ధి చేసిన అతి పల్చటి కవచం దోమలు మనిషి ఒంటిపై రసాయనాలు గుర్తించకుండా కాపాడుతుంది అని బ్రౌన్ వర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ రాబర్ట్ హార్ట్ వెల్లడించారు. అన్నింటికంటే ముఖ్యంగా ఎలాంటి రసాయనాలు వాడకుండా దోమ కాటు నుంచి తప్పించుకోవచ్చు అని అన్నారు.

? మీకు తెలుసా : దోమ ఒకసారి కాటుతో 0.001 నుంచి 0.1 ఎం.ఎల్ రక్తాన్ని పీలుస్తుంది. దోమలు వాటి బరువు కంటే మూడు రెట్లు ఎక్కువ రక్తాన్ని పీలుస్తాయి. మగ దోమలు శాఖాహారులు. ఆడదోమలు మాత్రమే మనుషుల్నికుడతాయి. ఎందుకంటే ఆడ దోమలు గుడ్లు పెట్టడానికి అవసరమైన ప్రోటీన్లు మనుషుల రక్తం నుంచే తీసుకుంటాయి. మానవ శరీరంలో రక్తాన్ని అంతా 12 లక్షల దోమలు పీల్చగలవు. ఆడ దోమలు ఒకేసారి 300 గుడ్లు పెట్టగలవు. ప్రపంచంలో ఐస్లాండ్ మాత్రమే దోమలు లేని దేశము. దోమలు వాసనల్ని పసిగడతాయి. కొన్ని రకాల వాసనలకు అవి దూరంగా ఉంటాయి. తులసి ఆకులు, నిమ్మకాయలు, వెల్లుల్లి, బంతిపూల వాసన వస్తే దోమలు దూరంగా పారిపోతాయి. దోమల జీవితకాలం రెండు నెలల లోపే, మగ దోమలు పది రోజులు. ఆడ దోమలు 6 నుంచి ఏడు వారాలు జీవించి ఉండగలవు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు.

# హుజూర్ నగర్ దవాఖానాలో అమానుషం

నల్గొండ: రాష్ట్రంలోని సర్కార్ దవాఖానాల్లో వెత్తు నిర్లక్ష్యానికి ఈ సంఘటన ఓ ఉదాహరణ. నిత్యం ఎన్నో దారుణాలు వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో అభాగ్యుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. ఓ మహిళకు పురిటినొప్పులు రావడంతో కాన్పు కోసమని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. సర్కారు దవాఖానాలో తనకు పురుడు పోసి బిడ్డను తన చేతుల్లో పెడతారని ఎంతో నమ్మకం పెట్టుకొని వచ్చిన ఆ నిండు గర్భిణీ నరకం చూసింది. సాధారణ ప్రసవం కావాలని సిబ్బంది చేసిన నిర్వాకంతో సదరు మహిళ మానసికంగా, శారీరకంగా ఎంతో వేదన అనుభవించింది. డ్యూటీలో ఉన్న డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులు బూతులు తిడుతూ, ఇష్టంవచ్చినట్టు కొట్టినా పుట్టబోయే తన పాపాయి కోసం అన్నీ భరించింది. కానీ చివరికి ఆ తల్లి చేతుల్లోనే బిడ్డ ఊపిరి వదలడం చూసి తట్టుకోలేక గుండెలవిసేలా రోధించింది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఏరియా దవాఖానలో నర్సులు చేసిన అమానవీయ వైద్యం ఓ పసికందు నిండు ప్రాణం తీసింది. వివరాల్లోకెళ్తే..సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఏరియా దవాఖానలో దారుణం జరిగింది. మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాకు చెందిన పాసిపాక నాగరాజు భార్య రేణుకకు ఆదివారం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో హుజూర్‌నగర్ ఏరియా దవాఖానకు కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఆ సమయంలో డ్యూటీలో ఉండవల్సిన వైద్యులు అందుబాటులో లేకపోయినా నర్సులు అడ్మిట్ చేసుకున్నారు. రాత్రి వరకూ వైద్యం అందించకపోవడంతో భర్త నాగరాజు సిబ్బందిని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన నర్సులు రేణుకను బూతులు తిడుతూ నొప్పులు రావాలని.. నిండు గర్భిణిని కాలుతో ఇష్టం వచ్చినట్లు తొక్కారు. సోమవారం తెల్లవారుజామున రేణుకకు సాధారణ ప్రసవం అయ్యింది. బిడ్డ బయటకు వచ్చిన కాసేపటికే శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే నాగరాజు శిశువును తీసుకుని అక్కడికి వెళ్లేలోగా పసికందు మృతి చెందాడునాగరాజు సూర్యాపేట డీఎంహెచ్‌వో కోటాచలానికి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో డీఎంహెచ్‌వో హుజూర్‌నగర్ ఏరియా వైద్యశాలకు వచ్చి విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. శిశువు పోస్టుమార్టమ్ రిపోర్ట్ వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

డ్యూటీ డాక్టర్ లేరని నర్సులు అమానవీయంగా ప్రవర్తించారని డీఎంహెచ్‌వోకు చెప్పి రేణుక కన్నీటిపర్యంతమైంది. నిండు గర్భంతో ఉన్న తనను నర్సులు కడుపుపై కాలితో తొక్కారని, తన బిడ్డను చంపారని విలపించింది. డ్యూటీ డాక్టర్‌తో పాటు నర్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రోదిస్తూ చెప్పింది.

# మంచిర్యాలలో నేలమట్టమైన అక్రమ కట్టడం

అదిలాబాద్: తెలంగాణలో 'హైడ్రా' దూకుడు కొనసాగుతోంది. చెరువులు, ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారులతో పాటు సామాన్యులకు సంబంధించిన అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా అధికారులు కూల్చేశారు. తాజాగా, మంచిర్యాల జిల్లాలోనూ హైడ్రా ఎఫెక్ట్‌తో కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. నస్పూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 42లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని అధికారులు కూల్చివేశారు. బీఆర్ఎస్ నేత డీకొండ అన్నయ్యకి చెందిన ఐదంతస్తుల భవనాన్ని పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.క్రమంలో ఇంటి యజమానిని ముందస్తు చర్యగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేతను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన కుటుంబ సభ్యులను పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 42 సర్వే నెంబరులో బీఆర్ఎస్ నేత డీకొండ అన్నయ్య అక్రమంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మించారని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఈ భవన నిర్మాణానికి సర్వే నెంబర్ 40లో అనుమతులు తీసుకుని సర్వే నెంబర్ 42లో భవన నిర్మాణం చేపట్టారని మున్సిపల్ కమిషనర్ సతీష్ తెలిపారు. 2022 నుంచి నోటీసులు ఇస్తున్నా డీకొండ అన్నయ్య పట్టించుకోలేదని చెప్పారు. 15 రోజుల కిందట కూడా నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. అయినా వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పోలీస్ అధికారుల సాయంతో భవనాన్ని కూల్చివేశామని స్పష్టం చేశారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అక్రమ కట్టడాలు ఉన్నాయని గుర్తించామన్నారు. త్వరలోనే వాటిని సైతం గుర్తించి కూల్చివేస్తామన్నారు.మంచిర్యాల జిల్లాలో హైడ్రా ఎఫెక్ట్‌తో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఈ క్రమంలో తమ తమ ప్రాంతాల్లో కబ్జాలపై ఉక్కుపాదం మోపాలని అక్కడి స్థానికులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. కాగా, అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో 'హైడ్రా' పని ఆగదని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములపై తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని సీఎం రేవంత్ తేల్చిచెప్పారు. మరి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనూ రాబోయే రోజుల్లో 'హైడ్రా' ప్రభావం ఇలాగే కొనసాగుతుందా.? లేదా.? అనేది చూడాల్సి ఉంది.

# అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తెలంగాణ క్రీడా సంస్థలు

**ఒడిస్సా భువనేశ్వర్ లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించిన తెలంగాణ అధికార బృందం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీ మరియు భవిష్యత్తులో ప్రతి లోకసభ నియోజకవర్గానికి ఏర్పాటు చేయనున్న క్రీడా పాఠశాలల ఏర్పాటు నిమిత్తం వివిధ అంశాలను పర్యవేక్షించడానికి ఈరోజు తెలంగాణ రాష్ట్ర అధికార బృందం ఒడిశా భువనేశ్వర్ లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను సందర్శించింది. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వివిధ క్రీడ అంశాల్లో ఇస్తున్న క్రీడా శిక్షణతీరును ఈ బృందం పరిశీలించింది. ఈ ప్రాంగణంలోనిక్రీడా సదుపాయాల్ని, శిక్షణలో అమలుపరుస్తున్న నూతన పద్ధతుల్ని క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను, క్రీడాకారులకు కల్పిస్తున్న వివిధ వసతుల్ని ఈ బృందం పరిశీలించింది. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో ఏర్పాటు చేయాలని భావిస్తున్న సంస్థల ను మరియు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అకాడమీ లను తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ బృందం అధ్యయనం చేసింది తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి, అధ్యక్షతన పర్యటించిన ఈ బృందంలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి రతన్ కుమార్ బోస్, రవి కుమార్ లు ఉన్నారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించే అన్ని క్రీడా శిక్షణ సంస్థల పనితీరు మెరుగుపరచడానికి ప్రణాళిక రూపొందిస్తామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డితెలిపారు

# శృతిది ఆత్మహత్య... హత్యా...

హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని రెడ్‌స్టోన్ హోటల్‌లో నర్సింగ్ విద్యార్థిని శృతి మృతి ఘటన తీవ్రగ్భ్రాంతికి గురి చేసిన విఎయం తెలిసిందే. తొలుత ఆత్మహత్యగా భావించారు. కానీ కుటుంబ సభ్యుల ఆరోపణ నేపథ్యంలో ఆత్యాచార, హత్య నేపథ్యంలో పోలీసులు విచారణ ప్రారంభించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ ప్రారంభించారు. శృతి ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు కేసును చేధించారు. శృతిది ఆత్మహత్యేనని, దీనికి ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు నిర్ధారించారు. హోటల్ గదిలో బీరు తాగిన సమయంలోని ఇరువురి మధ్య పెళ్లి విషయం చర్చకు వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో జీవన్ పెళ్లికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగిందని. ఆ తర్వాత జీవన్ పక్కనే ఉన్న తన ఫ్రెండ్ గదికి వెళ్లిపోయాడని పోలీసులు తేల్చారు. అదే సమయంలో శృతి క్షణికావేశంలో గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక కేసు విషయానికొస్తే జడ్చర్లకు చెందిన శృతి (23) గత ఆదివారం హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకలకు చూసేందుకు గాను మోనా, జీవన్ మరో అబ్బాయితో కలిసి వచ్చారు. ఇదే విషయాన్ని తెలిపి రెడ్‌స్టోన్ హోటల్‌లో రెండు గదులను తీసుకున్నారు. ఆ తర్వాత శృతితో వచ్చిన వారంతా హోటల్ నుంచి బయటకు వెళ్లారు. అదే సమయంలో శృతి గదిలో ఒంటరిగా ఉంది. ఇక బయటకు వెళ్లిన వారు సోమవారం తెల్లవారు జాము 3 గంటలకు హోటల్‌కు తిరిగి వచ్చారు. ఎంతకీ శృతి ఎంతకీ డోర్ తీయకపోవడంతో హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారని.. అప్పుడు లోపల ఫ్యానుకు ఉరివేసుకుని కనిపించిదని యువతి ఫ్రెండ్స్ తెలిపారు.

# భద్రాచల ప్రధాన అర్చకుడిపై సస్పెన్షన్

ఖమ్మం: భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడిపై సస్పెన్షన్ వేటు పడింది. వరకట్నంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న కోడలి ఫిర్యాదుతో? ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాంను ఆలయ ఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామానుజాచార్యులకి కొడుకులు లేకపోవడంతో? సీతారాంను కొన్ని సంవత్సరాల క్రితం దత్తత తీసుకున్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన యువతితో 2019లో వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్నాళ్ల నుంచి ఆమెకు వరకట్న వేధింపులు స్టార్ట్ అయ్యాయి. దీంతో కోడలు మామ సీతారామానుజాచార్యులు తరుచూ వేధిస్తున్నారంటూ తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కోడలు ఫిర్యాదు చేసింది. తన శరీరాన్ని అసభ్యంగా తాకేవాడని.. ఇబ్బందులు పెట్టేవాడని తీవ్ర ఆరోపణలు చేసింది. భర్త, అత్తామామలు, ఆడపడుచులు అదనపుకట్నం కోసం.. వేధించేవారని ఫిర్యాదులో పేర్కొంది.. రూ.10లక్షలు తీసుకురావాలని, లేకుంటే.. భర్తకు వేరే పెళ్లి చేస్తామని కొట్టి, బెదిరించేవారని బాధితురాలు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెంలో సీతారామానుజాచార్యులు సహా 8మందిపై కేసు నమోదైంది. పలు సెక్షల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాం పరారీలో ఉన్నారని ఇద్దరి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. భద్రాచలం ప్రధానార్చకుడు సీతారామానుజాచార్యులుకి మొదటి నుంచి వివాదాస్పదుడనే పేరుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయంలో అభరణాలు మాయమై ప్రత్యక్షమైన ఘటనలో శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన ఖగోళ యాత్రలో పాల్గొని దేవాదాయశాఖ, దేవస్థానం మార్గదర్శకాలను ఉల్లంఘించారని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

# ఖమ్మం..వరద సాయం ఎక్కడ...ఎంత..?

ఖమ్మం: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి తెలుగు రాష్ట్రాలను వరదలు, వానలు ముంచెత్తాయి. ఏపీలోని విజయవాడను, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలు వరదలో చిక్కుకున్నాయి. దాంతో ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయారు. ఆస్తులు కోల్పోయారు. పంటలు నష్టపోయారు. ప్రాణాలూ కోల్పోయారు. వర్షాలు, వరదలు తగ్గి పది రోజులు కావస్తున్నా ఇంకా ఆ చేదు జ్ఞాపకాల నుంచి వారు బయటపడడం లేదు. బురదతో నిండిన ఇళ్లను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వాటిని శుభ్రం చేసుకున్నారు. విజయవాడలో జరిగిన నష్టంతో అక్కడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద ప్రభావం తగ్గే వరకూ అక్కడే కలెక్టరేట్‌లో ఉండి పర్యవేక్షించారు. బాధితుల కష్టాలను కళ్లారా చూశారు. వారికి మనోధైర్యం కల్పించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా చూడడంతో నిన్న వరద బాధితుల కోసం ఆర్థిక సహాయం ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.25వేల చొప్పున అందించాలని నిర్ణయించారు. అలాగే.. తక్కువ నష్టం జరిగిన వారికి తక్కువ పరిహారాన్ని ప్రకటించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ఆ స్థాయి నిర్ణయం తీసుకున్నారు. ఇటు.. వరదల కారణంగా జరిగిన నష్టాన్ని చూసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర మంత్రులు ఖమ్మం బాట పట్టారు. ప్రజలు తాము నష్టాన్ని వారి ముందుంచారు. వారు వెళ్లి వచ్చి వారం రోజులు అవుతోంది. ఇక ఇదే జిల్లా నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు ఉన్నప్పటికీ వారు చివరి వరకు ఉండి భరోసా కల్పించలేకపోయారనే అపవాదు ఉంది. మరోవైపు.. వరద నష్టాన్ని చూసేందుకు ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం సైతం పర్యటించింది. అక్కడి నష్టాన్ని అంచనా వేసింది. అంతకుముందు కేంద్ర మంత్రులు కూడా ఏరియల్ సర్వే చేశారు. దాంతో ప్రజలు తమకు తొరగానే పరిహారం వస్తుందని సంతోష పడ్డారు. ఇప్పటికే సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో జరిగిన నష్టంపై అటు కేంద్ర బృందాలు, ఇటు రాష్ట్ర బృందాలు సర్వేలు చేశాయి. వరద నష్టంపై సర్వే రిపోర్టులు సైతం ప్రభుత్వానికి ఇచ్చారు. అయితే.. కేంద్ర బృందాలతో భేటీ సందర్భంగా భారీగా నష్టపోయామని, సాయం చేయాలని సీఎం రేవంత్ కోరారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఖమ్మం బాధితులకు మాత్రం సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు పరిహారం ప్రకటించలేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దాంతో పరిహారం ఎప్పుడెప్పుడు వస్తుందా అని బాధితులు ఆశగా ఎదురుచూస్తున్నారు. వీలైనంత త్వరగా పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# గ్యారంటీలతో కాంగ్రెస్... మహిళలకు నజరానాతో బీజేపీ

ఛండీఘడ్: హర్యానా దంగల్ హీటెక్కిస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీతోపాటు కాంగ్రెస్, ఆప్ ప్రచారంలో దూసుకెళ్తున్నాయి.. అంతేకాకుండా మాటల తూటాలు పేలుస్తూ హీటెక్కిస్తున్నాయి. హర్యానాలోని మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో ఎలాగైనా మళ్లీ అధికారాన్ని దక్కించుకోవాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ తో ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని భారతీయ జనతా పార్టీ హామీ ఇచ్చింది. లాడ్లీ లక్ష్మీ పథకం నుంచి.. అగ్నివీర్ ఉద్యోగాల వరకు ఎన్నో హామీలనిచ్చింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప పత్ర పేరిట.. భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం రోహ్‌తక్‌లో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మేనిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తామని.. ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తుందని నడ్డా హామీనిచ్చారు.

**బీజేపీ మెనిఫెస్టోలో కీల అంశాలు..**

లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని బీజేపీ హామీనిచ్చింది.

ఖార్‌ఖోడాలో పారిశ్రామిక మోడల్ టౌన్‌షిప్ తరహాలో 10 పారిశ్రామిక నగరాల ఏర్పాటు

హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ. 500కే గ్యాస్ సిలిండర్

హర్యానాకుచెందిన ప్రతీ అగ్నివీర్‌కు కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం.

ఎస్సీ-ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన హర్యానా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏదైనా ప్రభుత్వ మెడికల్ లేదా ఇంజినీరింగ్ కాలేజీలో చదవడానికి స్కాలర్‌షిప్‌లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

24 పంటలకు కనీస మద్దతు ధర కల్పన

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల వరకు ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ పేర్కొంది.

ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పింది.

**గ్యారెంటీలతో కాంగ్రెస్..**

కాగా.. కాంగ్రెస్ పార్టీ సైతం గ్యారెంటీలతో ప్రచారం ముమ్మరం చేసింది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు.. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ? అదే తరహాలో హర్యానా ప్రజలకు ఏడు గ్యారంటీలను ఇచ్చింది. ఆప్ కూడా పలు హామీలతో ప్రచారంలో దూసుకెళ్తోంది..

# పాస్ బుక్ లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**–గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు**

సికింద్రాబాద్: ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల పేరిట పాస్ బుక్ లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి , జి వి వి ఎస్ మూర్తి, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మల్కాజ్ గిరి జిల్లా ఆల్వాల్ మండలం కానాజిగూడ గ్రామం లలోని 62. 16ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్స్ వెంచర్ లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు, సదరు భూమిపై వివాదాలు నెలకొనడంతో కొంతమంది కోర్టు కు వెళ్లి ఓ ఆర్ సి తెచ్చుకున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ రద్దు చేయగా దాని సవాల్ చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించారని చెప్పారు. చివరకు సుప్రీంకోర్టు సైతం జాయింట్ కలెక్టర్ రద్దు ను సమర్థించిందని అన్నారు. అప్పటి నుండి స్టేటస్ కో లో ఉన్న భూమిని తమకు రెగ్యులరైజ్ కోసం నమోదు చేసుకోగా 2023 లో 385 సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల భూమికి అధికారులు పాస్ బుక్ ఇచ్చారని తెలిపారు. ఇక అప్పటి నుండి తమకు వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా పాస్ బుక్ లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఢిల్లీ తర్వాత తెలంగాణానే....

హైదరాబాద్: మైకు దొరికితే చాలు బంగారు తెలంగాణ అని చెప్పేవాడు. బంగారు తెలంగాణ దిశగా తాము కృషి చేశామని పదేపదే చెప్పుకునేవాడు. తొలి ఐదేళ్లు, ఆ తర్వాత ఐదేళ్లు కూడా బంగారు తెలంగాణ అనే నినాదాలు కేసీఆర్ వదిలిపెట్టలేదు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు విడిచిపెట్టలేదు. ఇక నమస్తే తెలంగాణ సంగతైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పోతురాజు లాగా చర్నాకోల్ పట్టుకొని కొట్టుకునేది.. అప్పట్లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే భారతీయ జనతా పార్టీ వరకు అందరు నాయకుల విమర్శించేవారు. సరిగ్గా జీతాలు కూడా ఇవ్వడం లేదు, అప్పులు లేకుండా పాలన సాగడం లేదు, కాళేశ్వరం కట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశాడని కెసిఆర్ మీద విపక్ష పార్టీలు విమర్శలు చేసేవి. అవి ఎలా ఉన్నప్పటికీ కెసిఆర్ అండ్ కో బంగారు తెలంగాణ ప్రచారాన్ని వదిలిపెట్టేది కాదు. దానికి రాష్ట్రమని ట్యాగ్ లైన్ ను విడిచిపెట్టేది కాదు. అయితే అప్పట్లో కెసిఆర్ అన్న మాటలను చాలామంది వక్రీకరించేవారు. కానీ ఇన్నాళ్లకు కేసీఆర్ చెప్పిన మాటలు నిజమయ్యాయి . ఆయన అధికారంలో లేకపోయినప్పటికీ తెలంగాణ ధనిక రాష్ట్రమని తేలిపోయింది.మనదేశంలో రాష్ట్రాలు, వాటి ఆర్థిక పరిస్థితులపై కేంద్రం ఒక నివేదిక విడుదల చేసింది. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి దీనిని వెల్లడించింది. దాని ప్రకారం దేశ రాజధాని ఢిల్లీ, పది సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ, కర్ణాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు దేశంలో తొలి 5 ధనిక రాష్ట్రాలుగా నిలిచాయి. ఇక బీహార్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మణిపూర్, అస్సాం తొలి అయిదు పేద రాష్ట్రాలుగా ఉన్నాయి. అయితే ధనిక రాష్ట్రాల జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లేకపోవడం ఇక్కడ విశేషం. గుజరాత్ రాష్ట్రం నుంచి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ, హోం మంత్రిగా అమిత్ షా కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతటి హేమా హేమీ ఇలాంటి నాయకులు ఉన్నప్పటికీ.. నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పిన గుజరాత్ రాష్ట్రం ధనిక రాష్ట్రాల జాబితాలో లేకపోవడం విశేషం. కేంద్రం నివేదిక ప్రకటించడమే ఆలస్యం భారత రాష్ట్ర సమితి ప్రచారం చేసుకోవడం మొదలుపెట్టింది. చూశారా తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ధనిక రాష్ట్రం చేసాడని చెప్పడం ప్రారంభించింది.

ఇక భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగంలో అయితే ప్రచారం మామూలుగా లేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం మొదలుపెట్టారు. నిన్నటిదాకా మా పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని ఆరోపించారు. ఇప్పుడేమో కేంద్రమే ధనిక రాష్ట్రమని ప్రకటించింది. ఇంతకంటే రుజువేం కావాలి.. మా పరిపాలన వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఆ ఘనత వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో కర్ణాటక రాష్ట్రం కూడా ధనిక రాష్ట్రంగా పేరు తెచ్చుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం చేసుకుంటున్నారు.

# బాలశిక్ష కార్య క్రమాన్ని పకడ్బందీగా అమలు చెయ్యాలి



నిర్మల్: బాలశక్తి కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, క్షేత్ర పర్యటన అనుభవాలు, నైపుణ్య అభివృద్ధి, సాధికారత వంటి అంశాలపై అవగాహన కల్పించడం బాలశక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవం రోజున రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యచే కార్యక్రమ పోస్టర్ల ను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో నైపుణ్యాలను, నిత్యజీవితంలోని రోజువారి కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈనెల 20వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 52 విద్యాసంస్థల్లో బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. విద్యార్థులకు బ్యాంకింగ్ విభాగంలో అందించు వివిధ రకాల సేవలు, సైబర్ నేరాల పట్ల అవగాహన, గ్రామ, మండల స్థాయిలో పౌర సేవలకు సంబంధించి అంశాలను వివరించడం, జిల్లా కార్యాలయాల సందర్శన, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, న్యాయస్థానం, గ్రామపంచాయతీ, మండల కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మీసేవ, అంగన్వాడీ కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, ప్రాజెక్టులు, వ్యవసాయ పరిశోధన క్షేత్రాలకు విద్యార్థులను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి 20 మంది బృందం చొప్పున పలు సేవల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పరచడం ద్వారా విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యాధులు, వాటి నియంత్రణ, ఒత్తిడిని జయించుట, స్వీయ రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ మండల స్థాయి అధికారులు, ఎన్జీవోలు, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సంఘాలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. జిల్లా విద్య, వైద్య ఆరోగ్య, పరిశ్రమలు, లీడ్ బ్యాంకు మేనేజర్, గ్రామీణ అభివృద్ధి, ఆశా కార్యకర్తలు, ఎన్జీవోలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో జానీ మాస్టర్



హైదరాబాద్: పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు ఆయన్ను బెంగుళూరు ఎయిర్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకుని హైదరాబాద్ తరలిస్తున్నారు. నేరుగా హైదరాబాద్‌లోని ఉప్పర్‌పల్లి కోర్టులో ఆయన్ను హాజరుపరిచే అవకాశం ఉంది. కాగా, తనను జానీ మాస్టర్ పలుమార్లు లైంగికంగా వేధించాడని ఆయన దగ్గర పని చేసే మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదు చేశారు. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పీఎస్‌కు బదిలీ చేశారు. జానీపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి పరారీలో ఉన్న అతన్ని తాజాగా అరెస్ట్ చేశారు.మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి 2017లో ఓ డాన్స్ షోలో పాల్గొనగా.. ఆ షోకి జడ్జిగా జానీ మాస్టర్ ఉన్నారు. ఆమె ప్రతిభ చూసి ఆమెకు సినిమాల్లో తన వద్ద డ్యాన్స్ అసిస్టెంట్‌గా అవకాశం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలా 2019 నుంచి ఆ యువతి జానీ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తోంది. తాను మైనర్‌గా ఉన్న సమయంలోనే హోటల్‌లో తనపై జానీ అత్యాచారం చేశారని యువతి ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులు పోక్సో యాక్ట్‌ను సైతం జత చేశారు. '2019 నుంచి జానీ మాస్టర్ బృందంలో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరాను. ముంబయిలో ఓ సినిమా షూటింగ్ నిమిత్తం నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో జానీ మాస్టర్ నాపై అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ క్యారవాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఆ వేధింపులు భరించలేకే బయటకు వచ్చేశాను. అయినా ఇతర ప్రాజెక్టులు రాకుండా నన్ను ఇబ్బంది పెట్టాడు.' అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనపై స్పందించిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విచారణ జరుపుతోంది. అటు, జానీపై ఈ స్థాయి ఆరోపణలు రావడంతో కొరియోగ్రాఫర్ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. జనసేన స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న జానీ మాస్టర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల నటి అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలు, మహిళలు తమకు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే వెంటనే బయటకు చెప్పాలని.. మహిళలకు సానుభూతి అవసరం లేదని అన్నారు. 'పుష్ప' సెట్స్‌లో రెండు, మూడుసార్లు ఆ అమ్మాయిని చూశానని.. తన ఇబ్బందులు బయటకు తెలియకుండా దాచిపెట్టిందని చెప్పారు. మంచి టాలెంట్ ఉన్న అమ్మాయి అని ఇలాంటి పరిస్థితులు ఆ అమ్మాయి టాలెంట్‌ను ఏమాత్రం తగ్గించలేవని అన్నారు.

# మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**- క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మేధో శక్తిని అందిస్తాయి...**

భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల స్థాయి క్రీడా లకు జ్యోతి ప్రజ్వలన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో బడిబాట అమ్మ ఆదర్శ పాఠశాలలు నెలకొల్పి కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తూ ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు వ అందిస్తుందన్నారు. క్రీడలలో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మేధో శక్తిని అందిస్తుందని విద్యార్థుల మధ్య స్నేహశీలతను పెంపొందిస్తుందన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో 17 ప్రభుత్వ 13 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు క్రీడ పోటీలలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్రీడ మైదానాలతో పాటు క్రీడ సామాగ్రిని సమకూర్చడమే గాక విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో పాల్గొనే విధానంగా ప్రోత్సహిస్తున్నామన్నారు, ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మణుగూరు జిల్లా ఉన్నత పాఠశాలకు మంచినీటి సౌకర్యం కొరకు 20 లక్షల రూపాయల కేటాయించామని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# బిజేపి తీరు అప్రజాస్వామికం

**రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య**

**డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**



ఖమ్మం: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామికం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బిజెపి శివసేన నాయకులు చేస్తున్న ప్రకటనలు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పాత బస్ స్టాండ్ సర్కిల్ నందు బి జె పి నాయకుల దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగిందని అన్నారు. ఒక ప్రజాస్వామిక వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ పై బిజెపి బెదిరింపులకు పాల్పడుతుందని అని అన్నారు. శివ సేన ఎంపి ఒకరు రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11లక్షల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించగా బిజెపికి చెందిన మాజీ ఎమ్మెల్యే తన్విధర్ సింగ్ రాహుల్ గాంధీ నువు బయటికి వస్తె చంపేస్తామని మీ నానమ్మ ఇందిర గాంధీ కి పట్టిన గతే నీకు పడుతుందని బహిరంగంగా ప్రకటించారని అన్నారు.ఇంత బహిర్గత వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోడీ కానీ హోం శాఖ మంత్రి అమిత్ షా గాని ఈ విషయంలో కనీసం స్పందించకపోవడం బిజెపి హింసా రాజాకీయల గుట్టు రట్టు అయిందని విమర్శించారు. బిజెపి తీరు మారక పోతే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీ కి అండగా ఉండి బిజెపి అహింసా, అప్రజాస్వామిక విధానాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. మోడీకి, అమిత్ షా కు రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే వ్యవస్థలను సజావుగా నడపాలని రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన నాయకులపై చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు అనంతరం మాజి ఎం ల్ సి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ బి జె పి కి చెందిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్టు అని అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రజాస్వామ్య వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాహుల్ గాంధీ వెనుకాడరని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, మైనారిటీ,సేవాదళ్ అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నగర కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, ముదుముంతల గంగరాజు యాదవ్,షేక్ అబ్బాస్ భేగ్, బాణాల లక్ష్మణ్, అనిల్,ఏలూరి అనిల్, దొడ్డా ప్రవీణ్, జహీర్ భాయ్, జాని, గడ్డికొప్పుల ఆనంద్ రావు, కమతం రామక్రిష్ణ, బడేమియా, నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డం వెంకటయ్య, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, ఫరీద్ ఖాద్రి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆమె.... ప్లస్... ఇప్పుడు మైనస్

వరంగల్: ఆదివాసీ నేత, రాష్ట్ర ప్రభుత్వంలో కీలక మంత్రి సీతక్కపై కాంగ్రెస్ పార్టీలోనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి సీతక్క? ఆదివాసీలు ఎక్కువగా నివసించే ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌చార్జిగా నియమించారు ముఖ్యమంత్రి రేవంత్. జిల్లా పాలనలో ఇన్‌చార్జి మంత్రికి ఎంతో ప్రాధాన్యం ఉండటం, పైగా తమ వర్గానికే చెందిన నేత, పేదల కష్టనష్టాలు తెలిసిన సీతక్కకు ఇన్‌చార్జి మంత్రి బాధ్యతలు అప్పగించడంపై ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతనిధులు అంతా ఆనందం వ్యక్తం చేశారు.వారి అంచనాలు, ఆశలకు తగ్గట్టే తొలినాళ్లలో అందుబాటులో ఉన్న మంత్రి సీతక్క?. ఏమైందో ఏమో ఈ మధ్య అటువైపే చూడటం మానేశారంటున్నారు. దాదాపు రెండు నెలలుగా జిల్లాలో మంత్రి అడుగు పెట్టకపోవడంతో చాలా పనులు పెండింగ్‌లో పడిపోయినట్లు చెబుతున్నారు.వాస్తవానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నేతలు ఎవరూ ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో లేరు. దీంతో ఉమ్మడి జిల్లా పాలనా వ్యవహారాలన్నీ ఇన్‌చార్జి మంత్రిగా సీతక్కే చూసుకోవాల్సి వుంది. ఐతే తన మంత్రిత్వ శాఖ వ్యవహారాలతోపాటు సొంత జిల్లాకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్న సీతక్క? ఉమ్మడి ఆదిలాబాద్‌పై పెద్దగా దృష్టి పెట్టడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా ప్రజల సమస్యలపైనా పెద్దగా స్పందించడం లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనికి ఉదాహరణగా ఇటీవల జరిగిన పలు ఉదంతాలను చూపుతున్నారు. రైతు ఆందోళనలు, సీజనల్ వ్యాధులు, ఆదివాసీ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా మంత్రి పట్టించుకోవడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ముఖ్యనేతల జిల్లా పర్యటన సమయంలోనూ మంత్రి కనిపించకపోవడం సందేహాలకు కారణమవుతోంది. సీతక్కకు ఇన్‌చార్జి మంత్రి పదవి ఇష్టం లేదా? అన్న అనుమానాలను రేకెత్తిస్తోంది. ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేయగా, ఇన్‌చార్జి మంత్రి సీతక్క అటువైపు చూడకపోవడం కాంగ్రెస్‌లో చర్చనీయాంశమైంది.మరోవైపు ఏజెన్సీలో డెంగ్యూతోపాటు విష జ్వరాలు ప్రబలి గిరిజనం మంచం పట్టినా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఆదివాసీ బిడ్డగా, ఇన్‌చార్జి మంత్రిగా సీతక్క ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు కోరుతున్నా, మంత్రి మాత్రం ఆదిలాబాద్‌లో అడుగు పెట్టడం లేదని నిరసన వ్యక్తమవుతోంది. ఇక అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయనే టాక్ వినిపిస్తోంది. ఇన్‌చార్జి మంత్రి ఆమోదం లేక కొత్త పనులు చేపట్టే అవకాశం లేకుండా పోతోందంటున్నారు.ప్రతి నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద అధికారులు ప్రతిపాదన పంపుతున్నారు. వీటికి ఆమోదం తెలపాల్సిన ఇన్‌చార్జి మంత్రి రాకపోవడంతో ఏ పనీ ముందుకు కదలడం లేదంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసమని 10 కోట్ల రూపాయల చొప్పున కేటాయించింది. కానీ, ఇన్‌చార్జి మంత్రి ఆమోదం లేక ఈ నిధులను వినియోగించుకోలేకపోతున్నట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు అందడం లేదంటున్నారు. ఇవన్నీ అవ్వాలంటే ఇన్‌చార్జి మంత్రి సంతకం ఉండాల్సిందేనట.. కానీ, సీతక్క రాకపోవడంతో ఏ పనీ జరగడం లేదని కాంగ్రెస్ పార్టీ నేతలే వాపోతున్నారు. మొత్తానికి మంత్రి సీతక్క కారణంగా జిల్లా అభివృద్ధి ఆగిపోతోందనే ఆందోళన ఎక్కువగా కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉండగా, అందరికీ అందుబాటులో ఉన్న సీతక్క.. ఇప్పుడు మంత్రిగా ఆదివాసీల ప్రాంత అభివృద్ధిపై స్లో అయ్యారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. మరి.. ఇప్పటికైనా మంత్రి సీతక్కపై వస్తున్న విమర్శలకు ఫుల్‌స్టాప్ పెడతారో? లేదో? చూడాలి.

# నాగబాబు ట్వీట్స్ పై చర్చ

హైదరాబాద్: మెగా బ్రదర్ నాగబాబు షాకింగ్ ట్వీట్ చేశారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసు సంచలనంగా మారిన నేపథ్యంలో ఆయన చేస్తున్న వరసు ట్వీట్స్ సెన్సేషన్ అవుతున్నాయి. తాజాగా నాగబాబు బ్రిటిష్ లాయర్ విలియం గారో, రాబర్ట్ ఇవాన్స్ కోట్స్ షేర్ చేస్తున్నారు. ఆయన తీరు చూస్తుంటే అవి జానీ మాస్టర్ కోసమే పెడుతున్నారా? అని నెటిజన్స్ అభిప్రాయపడుతున్నారు. తాజాగా నాగబాబు ఓ షాకింగ్ ట్వీట్ వదిలారు. "మీరు విన్న ప్రతిదీ నిజమని నమ్మకండి. ప్రతి కథలోనూ మూడు వెర్షన్‌లు ఉంటాయి. వారు, మీరు మరియు నిజం" అంటూ రాబర్ట్ ఈవాన్ కోట్ షేర్ చేశారు. దానికి ముందు "నేరం ఏదైనా కోర్టు నిర్ధారించేంత వరకు అతడు లేదా ఆమెను నిందితులుగా పరిగణించలేము" బ్రిటిష్ లాయర్ విలియం గారో కోట్‌ని పంచుకున్నారు. ఇలా నాగబాబు వరుస ట్వీట్స్ చూస్తుంటే ఇవి జానీ మాస్టర్ కేసును ఉద్దేశించే చేస్తున్నారని అంటున్నారు. చూస్తుంటే ఆయన జానీ మాస్టర్‌కు మద్దతుగా నిల్చున్నాడని తెలుస్తోంది. ఈ కేసులో తెలియని కోణాలెన్నో ఉన్నాయని, నిజానిజాలు తేలే వరకు ఆగండని ఆయన పరోక్షంగా ఈ కేసుపై స్పందించారంటున్నారు నెటిజన్లు. ప్రస్తుతం నాగబాబు ట్వీట్స్ నెట్టింట చర్చనీయాంశం అవుతున్నాయి. కాగా జానీ మాస్టర్ జనసేన పార్టీ సభ్యుడనే విషయం తెలిసిందే. ఇటీవల ఏపీ ఎన్నికల్లో జనసేనాని గెలుపు కోసం ఆయన పార్టీ తరపు ప్రచారంలో పాల్గొని గట్టి ప్రచారం చేశారు. అంతేకాదు జనసేన పార్టీలోనూ ఆయన కీలక పదవిలోనూ ఉన్నాడు. అయితే ఆయన లైంగిక వేధింపుల కేసు నమోదు అవ్వడంతో జనసేన పార్టీ అతడిని సస్పెండ్ చేసింది. జానీ మాస్టర్ కొంతకాలంగా తనని లైంగికంగా వేధిస్తున్నాడంటూ అతడి అసిస్టెంట్ మహిళ కొరియోగ్రాఫర్, ఢీ కంటెస్టెంట్ హైదరాబాద్ నార్సింగ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. 2019లో ఢీ 12 కంటెస్టెంట్‌గా చేసింది. అదే సమయంలో జానీ మాస్టర్ ఈ షోకు జడ్జీగా ఉన్నాడు. అదే సమయంలో ఆమెతో జానికి పరిచయం ఏర్పడింది. దీంతో ఆమెను జానీ తన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా తీసుకున్నాడు. అదే టైంలో ముంబై ఔట్‌డోర్ షూటింగ్‌కి వెళ్లినప్పుడు హోటల్ గదిలో జానీ మస్టర్ తన రూంలోకి బలవంతం వచ్చి తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు బాధిత యువతి ఫిర్యాదులో పేర్కొంది. అయితే ఆ టైం ఆమె మైనర్ కావడంలో పోలీసులు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. అయితే తనపై లైంగిక ఆరోపణలు వచ్చినప్పటి నుంచి జానీ మాస్టర్ పరారీలో ఉన్నాడు. దీంతో పోలీసులు ఆయన కోసం గాలించగా బెంగళూరులో ఉన్నట్టు తెలిసిందే. దీంతో పోలీసులు ఆయన ప్రాంతాన్ని చుట్టుముట్టి జానీ మాస్టర్‌ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అతడికి నోటీసులు ఇచ్చి అరెస్టు చేసిన తెలుస్తోంది

# మాదాపూర్ లో డ్రగ్స్ పట్టివేత

**ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్ట్**

**30 ఎల్ ఎస్ డి బ్లాస్ట్ స్వాధీనం.**

మాదాపూర్: చదువుతున్నది ఇంజనీరింగ్. చదువుతున్న చదువును పక్కకు పెట్టి ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలు పాల్పడుతున్న ముగ్గురు యువకులు ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులకు పట్టుబడ్డారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37 లో ముగ్గురు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు 30 ఎల్ఎస్డీ బ్లాడ్స్ డ్రగ్స్ ను అమ్మకాలకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డిటిఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు.రు. వారి వద్ద నుంచి ఒక బైక్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విలువ రూ. 70,000 విలువ ఉంటుంది. అరెస్ట్ అయిన వారిలో ఇంజనీరింగ్ చదువుతున్న చెన్నైకి చరణ్ తేజ్, తోటి విద్యార్థులు కౌశిక్ తూ బోటి. సయ్యద్ సర్ఫరాజ్ లను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. చెన్నై నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విద్యార్థులకు సప్లై చేస్తున్నటువంటి చెన్నై కి చెందిన సరఫరాజ్ పై కేసు నమోదు చేశారు ఇతను పరారీలో ఉన్నాడు. డ్రగ్స్ పట్టుకున్న శిరీష టీం ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.

# హర్యానా ఎన్నికల్లో బీజేపీ ఎదురీత

ఛండీఘడ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 18 రోజులే గడువు ఉంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో బరిలో నిలిచేది ఎవరో తేలిపోయింది. దీంతో అన్ని పార్టీలు గెలుపు కోసం ఈ 18 రోజులు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. అధికార బీజేపీ మరోమారు గెలవాలని భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల జోష్‌తో కాంగ్రెస్ గెలుపు తమదే అంటోంది. ఇక ప్రాంతీయ పార్టీలు కూడా గెలుపుపై ధీమాతో ఉన్నాయి. ఈసారి ఆప్ కూడా అధికారంలోకి వస్తామంటోంది. ఈ క్రమంలో బీజేపీకి హ్యాట్రిక్ విజయం అంత ఈజీ కాదంటున్నారు విశ్లేషకులు.. ఈ ఎన్నికల్లో జననాయక్ జనతా పార్టీ, ఆజాద్ సమాజ్ పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దల్, బహుజన్ సమాజ్‌పార్టీ, హర్యానా లోఖిత్ పార్టీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ మాత్రం ఒంటరిగా బరిలో దిగాయి.హర్యానా రాష్ట్రం 1966లో ఏర్పడింది. నాటి నుంచి రాష్ట్రంలో మూడు కుటుంబాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దేవీలాల్, భజన్‌లాల్, బన్సీలాల్ కుటుంబాల చుట్టూ రాజకీయాలు తిరుగుతుంటాయి. ఈ ముగ్గురూ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. దేవీలాల్ 1989 నుంచి 1991 వరకు ఉప ప్రధానిగా కూడా సేవలందించారు. ప్రస్తుతం ఈ ముగ్గురు నేతల వారసులు హర్యానాలో రాజకీయాలు చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల బరిలో ఉన్నారు. దేవీలాల్ మనుమడు అదిత్య దేవీలాల్ ఇండియన్ నేషనల్ లోక్‌దల్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. మరో మనుమడు దిగ్విజయ్‌సింగ్ చౌతాలా జననాయక్ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. దేవీలాల్ కొడుకు రంజిత్ సింగ్ ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నారు. ఇక భజన్‌లాల్ మనుమడు భవ్య భిష్ణోయ్ బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. బన్సీలాల్ వారసులు అనిరుధ్ చౌదరి కాంగ్రెస్ టికెట్‌పై పోటీలో ఉన్నారు.ఇదిలా ఉంటే.. హర్యానాలో 2014 నుంచి బీజేపీ అధికారంలో ఉంది. ఈసారి కూడా అధికారం నిలబెట్టుకుంటామని నేతలు చెబుతున్నారు. ఈమేరకు ప్రత్యేక ప్రణాళికతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీజేపీ అగ్రనాయకులు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇప్పటికే సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అయితే నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. పది స్థానాలు ఉన్న హర్యానాలో బీజేపీ ఐదు, కాంగ్రెస్ ఐదు గెలిచాయి. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉంటుందో అన్న ఆందోళన కమలనాథుల్లో ఉంది. మరోవైపు కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల ఫలితాలు జోష్ ఇచ్చాయి.హర్యాన ఎన్నికల్లో రైతులే అధికార పార్టీని నిర్ణయిస్తారు. అందుకే అన్ని పార్టీలు రైతు ఎజెండాతోనే ముందుకు వెళ్తున్నాయి. అయితే రైతు వ్యతిరేక చట్టాలు, అగ్నిపథ్, నిరుద్యోగ సమస్య ఈసారి ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ గెలుపుపై ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు. అయితే బీజేపీ మాత్రం.. గెలుపుపై ధీమాతో ఉంది. పదేళ్లు తాము చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని అంచనా వేస్తోంది. కాంగ్రెస్ మాత్రం దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రం హర్యానా అని ప్రచారం చేస్తోంది. రైతు ఉద్యమాలు తమకు కలిసి వస్తాయని భావిస్తోంది. మరి హర్యానా ఓటర్లు బీజేపీకి మళ్లీ పట్టం కడతారా.. హస్తం పార్టీని అక్కున చేర్చుకుంటారా అనేది అక్టోబర్ 8న తేలిపోతుంది.

# ప్రాంతీయ పార్టీలకే తొలి దెబ్బ...

హైదరాబాద్: తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందుకే పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి 2020లో పార్టీ పగ్గాలను బండి సంజయ్‌కు అప్పగించింది. మాటలతో మాయ చేసే కేసీఆర్‌కు చెక్ పెట్టేది బండి సంజయ్ మాత్రమే అని అధిష్టానం భావించి.. అధ్యక్షుడిగా నియమించింది. తనకు అప్పగించిన బాధ్యతను నూటిని నూరు శాతం నెరవేర్చారు బండి సంజయ్. హైదరాబాద్‌లో మాత్రమే కనిపించే బీజేపీని పల్లె పల్లెకూ తీసుకెళ్లారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో.. పార్టీకి గతంలో ఎన్నడూ లేనంత మైలేజీ తెచ్చారు. పార్టీకి వచ్చిన ఊపుతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అంతా భావించారు. కనీసం రెండో స్థానంలో అయినా నిలుస్తుందని అంచనా వేశారు. కానీ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్టానం అనూహ్యంగా బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. అప్పటి వరకు ఉత్సాహం ఉరకలెత్తిన పార్టీలో నైరాష్యం నెలకొంది. క్యాడర్ డీలా పడింది. దాని ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. కేవలం 8 స్థానాలతో మూడో స్థానానికే పరిమితమైంది.మూడేళ్లు బండి సంజయ్ కష్టపడి పార్టీని తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా చేశారు. ఒక దశలో బీజేపీ ఎక్కడుంది అన్న కేసీఆర్.. బీజేపీ పేరు ఎత్తకుండా ఉండలేని పరిస్థితి తెచ్చారు. ఇక కేంద్రంలో కేసీఆర్ కూడా గిచ్చి కయ్యం పెట్టుకున్నారు. ప్రధాని పదవిపై ఆశతో, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆలోచనతో రాష్ట్రంలో పార్టీని గాలికి వదిలేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. అప్పటికే ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ.. పేరు మార్పుతో మరింత డీలా పడింది. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ డీలా పడడంతో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే ప్రభావం తెలంగాణ ఎన్నికల్లో కనిపించింది. దీంతో జాతీయ పార్టీ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది.ఇక అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు బీజేపీ కూడా పెద్ద ఎత్తుగడ వేసింది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు రామ్‌నాథ్‌కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం కనిపిస్తోంది.జమిలి ఎన్నికల విధానం అమలులోకి వస్తే.. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది. దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది. జమిలి ఎన్నికలతో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ఆలా కాకపోయినా రెండో స్థానంలో నిలుస్తుందని అంచనా కమలం నేతలు అంచనా వేస్తున్నారు.

# స్టాలిన్ కు వారసత్వం... డిప్యూటీ సీఎం పదవి

చెన్నై: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎం కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు. అప్పటికే డీఎంకె యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్ తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు పెద్ద కుమారుడైన అళగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్ సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు. ఆ సమయంలో కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆరోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆరోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది.ప్రస్తుతం ఎంకే స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ కు వారసత్వం దక్కాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ ను డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమ క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం కానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడిఎంకె ప్రధాన పార్టీలుగా ఉండగా, వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దీంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఎంకే వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు గతంలో తండ్రి కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే డిప్యూటీ సీఎం అయ్యాక పార్టీలో స్టాలిన్ మంచి పట్టు సాధించగలిగారు. ఇప్పుడు తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ కు కూడా అదే ఫార్ములా ఉపయోగపడుతుందని గట్టిగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నేడో రేపో ఈ ప్రకటన అధికారికంగా రానుంది. మరోవైపు సీఎం స్టాలిన్ తాజాగా అమెరికా పర్యటన తర్వాత హడావిడిగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. స్టాలన్ ఆరోగ్యం కూడా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్నాయి. దీంతో ఉదయనిధి స్టాలిన్ ను పార్టీలో స్ట్రాంగ్ చేయాలన్న వ్యూహమూ ఉంది. స్టాలిన్ ఆరోగ్యం సరిగా లేని కారణంగా నిర్ణయం అనివార్యంగానూ చెబుతున్నారు.

# రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో అవినీతి, నేరాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. అక్రమ రీతిలో సంపాదనలు, అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. పాతబస్తీలో ఫైనాన్సర్ వేధింపులు తాళలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన గతంలో ఎన్నో చోటు చేసుకున్నాయి. తాజాగా పాతబస్తీలోని బహదూర్ పురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ ఘటన ప్రస్తుతం ఏకంగా పోలీస్ వ్యవస్థకే ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పాతబస్తీలో వడ్డీ వ్యాపారాలు రెచ్చిపోతున్నారు. మొన్నటివరకు ప్రశాంతంగా ఉన్న వడ్డీ వ్యాపారులు తాజాగా మరోసారి వేధింపులతో తెరపైకి వస్తున్నారు. అవసరాల నిమిత్తం అప్పు కోసం వచ్చిన వారి నుంచి అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారు. అప్పు చెల్లించడంలో ఆలస్యమైతే దాడులకు దిగుతున్నారు. ఇలా అవసరం నిమిత్తం రౌడీషీటర్లు, పహిల్వాన్ల వద్ద అప్పు తీసుకుని జీవితాంతం చక్రవడ్డీ కడుతూనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఉన్నాయి. రౌడీ షీటర్ల వేధింపులు తాళలేక ఎందరో మహిళలు తమ పరువుని కూడా తాకట్టు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే వడ్డీ కట్టలేదని ఏకంగా మహిళలని తీసుకెళ్లిపోయినా దౌర్భాగ్య పరిస్థితులు కూడా పాతబస్తీలో జరిగాయి. హైదరాబాద్ నగరంలో వడ్డీ వ్యాపారస్తులు అందరూ ఒక పద్ధతిని అనుసరిస్తారు. అవసరంలో ఉండి తమ వద్దకు వచ్చినవారికి డబ్బులు అప్పుగా ఇచ్చి రూ.2 నుంచి రూ.4.. లేదా కొందరు ఏకంగా రూ.10 వడ్డీ వసూలు చేస్తుంటారు. తాజా ఇలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది.పాతబస్తీలో నివసించే రహ్మతుల్లా అనే వ్యక్తి వడ్డీ వ్యాపారుల వద్ద రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు గాను ప్రతి 15 రోజులకు ఒకసారి 50 వేలు తిరిగి చెల్లించేలా.. ఈ లెక్కన మూడు నెలల్లో పూర్తి డబ్బును చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాడు. ఇదే పద్ధతిని అనుసరిస్తూ తాను సమయానికి డబ్బు కూడా చెల్లిస్తున్నట్లుగా కూడా బాధితుడు చెప్పుకొచ్చాడు. కానీ, డబ్బులు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని, మరో మూడు నెలలు ఇదే విధంగా రూ.50 వేలు చెల్లించాలని, ఒప్పుకొని పక్షంలో తనపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను 5 గంటలకు ఇంటి నుంచి తీసుకెళ్లి 9.50 వరకు చిత్రహింసలు పెట్టారని వాపోయాడు.అనంతరం తన అన్నను కూడా ఆ ఘటన స్థలానికి రప్పించి మాట్లాడారని తెలిపాడు. ఇష్టం వచ్చిన రీతిలో తమపై దాడికి పాల్పడ్డారని, తన కుటుంబ సభ్యులను కూడా చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిపాడు. తన చేతులు, ముక్కు, తల భాగంలో తీవ్రంగా కొట్టారని.. పెదవి చిట్లి రక్తం వచ్చేలా తీవ్రంగా దాడి చేశారని చెప్పుకొచ్చాడు. ఈ ఘటనతో తాను తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నానని, తాను మిగతా వేరే సమస్యలతో కూడా సతమతం అవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇదే విషయమై బహదూర్ పురా పోలీసులకు ఫిర్యాదు చేశానని.. ఎలాగైనా ఈ సమస్య నుంచి తనను బయటపడేసి పోలీసులే తనకు సరైన న్యాయం చేయాలని వేడుకున్నాడు

# చంద్రయాన్ 4లో ఏం చేస్తారంటే...

బెంగళూరు, న్యూఢిల్లీ: చంద్రయాన్ 4 మిషన్ ద్వారా చంద్రుడి సౌత్ పోల్ మీద నుంచి శాంపిల్స్ సేకరించి భారత్ కు తీసుకురావడం, చందమామ నుంచి చంద్రయాన్ 3 నుంచి అవసరమైన టెక్నాలజీని సైతం తిరిగి తేవాలని కేంద్ర భావిస్తోంది. చంద్రుడి మీదకి వెళ్లడంతో పాటు అక్కడి నుంచి భూమికి తిరిగొచ్చేలా టెక్నాలజీని చంద్రయాన్ 4లో అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ చంద్రయాన్-4 ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ కావడంతో పాటు అక్కడి నుంచి శాంపిల్స్ సేకరించి, రక్షితంగా తిరిగి భూమికి తిరిగి రావడం టార్గెట్. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేబినెట్ లో చర్చ జరగింది. దాంతో పాటు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ అయి, అక్కడినుంచి భూమి మీదకి సురక్షితంగా ల్యాండింగ్ కావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దక్షిణ ధృవంపై సురక్షింగా ల్యాండింగ్ అయింది. కొన్ని రోజులపాటు మనకు సిగ్నల్స్ పంపినట్లు ఇస్రో సైంటిస్టులు తెలిపారు. కానీ కొన్నిరోజులకు అక్కడ సూర్యుడు లేకపోవడంతో ల్యాండర్ పనిచేయడం ఆగిపోవడంతో మిషన్ అక్కడితో ఆగిపోయింది. తాజాగా చంద్రయాన్ 4 ద్వారా గత మిషన్ లో చేసిన ప్రయోగాలకు కొనసాగింపుగా.. చంద్రుడి మీద ల్యాండ్ అయి అక్కడి నుంచి ప్రయోగాలకు అవసరమైన శాంపిల్స్ తిరిగి తీసుకువచ్చి సత్తా చాటాలని కేంద్ర మంత్రివర్గం భావిస్తోంది. అంతరిక్ష వాహక నౌకనుఅభివృద్ధి సహా ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంది. ప్రస్తుతం ఇస్రోలోని పద్ధతుల ద్వారా ప్రాజెక్ట్ సమర్థవంతంగా నిర్వహించాలని, పనులను సైతం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. ఆమోదం పొందిన 36 నెలల్లో మిషన్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు పడతాయని కేబినెట్ స్పష్టం చేసింది. స్వదేశీ టెక్నాలజీతో చంద్రయాన్ 4 మిషన్ ను రూపొందించి సక్సెస్ చేయాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా ఎన్నో రంగాల వారికి దీని వల్ల ఉపాధి దొరకడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం దోహదపడుతుందని ప్లాన్ చేశారు.

చంద్రయాన్-4 మిషన్ కోసం మొత్తం నిధుల రూ. 2104.06 కోట్ల మేర అవసరం. కాగా, చంద్రయాన్ 4 మిషన్ లాంచింగ్ వెహికల్, ఎల్వీఎం 3 రెండు ప్రయోగ వాహకనౌకల మిషన్లు, స్పెస్ నెట్‌వర్క్ సహకారం, ప్రయోగానికి ముందు చేసే పరీక్షలకు ఖర్చు అవుతుంది. వీటితోపాటు చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్ 4 ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ అయి, అక్కడ మనకు కావాల్సిన శాంపిల్స్ సేకరించి భూమికి సురక్షితంగా తిరిగి రావడం మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ ద్వారా చంద్రుడి మీదకు మనుషులను పంపి అధ్యయనం కోసం శాంపిల్స్ సేకరించే అవకాశం ఉంది.

# ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఏం జరుగుతోంది? అధికార పార్టీని బీఆర్ఎస్ ఎదుర్కోలేక పోతుందా? బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతుందా? కేడర్‌తోపాటు నేతలూ డీలా పడుతున్నారా? బోలెడు సమస్యలతో సతమతమవుతున్న పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందా? ప్రజా సమస్యలను పక్కన పెట్టేసిందా? అవుననే సంకేతాలు కొన్ని వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది.గడిచిన పదేళు బీఆర్ఎస్‌కు స్వర్ణయుగం. కొత్తగా రాష్ట్రం ఏర్పడడం, ఆ తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. పదేళ్ల తర్వాత తొలిసారి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. అపోజిషన్ అంటే.. అధికార పార్టీని నిలదీయడానికి సరైన అవకాశం ఉంటుంది. కానీ, ఆ పాత్రకు కారు పార్టీ దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ ఎత్తులను పసిగట్ట లేకపోతోంది. ప్రతీరోజూ ఆ పార్టీ నేతలు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నా.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేకపోతోంది. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు, చివరకు ఆ పార్టీలోని కీలక నేతలు సైతం ఇదే విధంగా వ్యవహరిస్తున్నట్లు కొన్నివర్గాల ప్రజలు బలంగా నమ్ముతున్నారు.ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతీ కార్యక్రమం సరిగా జరుగుతుందా, లేదా అన్నదానిపై ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. కొద్ది రోజులుగా కారు పార్టీలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు ఉదాహరణ. కారులో శాశ్వతంగా షెడ్‌కి వెళ్లిందని, ఇక రాదని ఒకానొక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బహుశా అదే కంటిన్యూ అవుతున్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ లేవనెత్తిన ప్రతీ అంశాన్ని బురద జల్లడం చేసే ప్రయత్నంలో నిగమ్నమైంది. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కనిపించలేదు. మా పథకాలను తొలగించారంటూ చీటికి మాటికీ చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది.మొన్నటికి మొన్న రైతుల రుణమాఫీ గురించి విపక్ష నేతల ఆరోపణలు కేవలం మీడియాకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత ఆ విషయాన్ని సైడున పెట్టేసింది కారు పార్టీ. ఈలోగా గులాబీ పార్టీలో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. దాని దెబ్బకు కారు రెండు ముక్కలైంది. ఆ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు హైదరాబాద్‌లో శాంతి భద్రతల వ్యవహారాన్ని ప్రస్తావించి ప్రజల్లో ఆ పార్టీ మరింత చులనైపోయింది. సెక్రటేరియేట్‌లో సీఎం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటలయుద్ధం సాగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు ఎత్తారు. తాము అధికారంలోకి వస్తే రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామంటూ కేడర్‌ను ఉత్తేజపరిచే మాటలు తప్పితే, సరిగా ప్రతిపక్ష పాత్ర పోషించలేదన్నది కొందరి వాదన.రాజు బలహీనపడితే.. సామంత రాజులు రెచ్చిపోతారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో అదే జరుగుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఆ పార్టీకున్న 38 మంది ఎమ్మెల్యేలు.. ఇప్పటికే కొందరు మిగతా పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారు. పైగా నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికి తోడు అరికెపూడి గాంధీ-కౌశిక్‌రెడ్డి వ్యవహారం ఆ పార్టీలో ముసలం రేపింది. గట్టిగా మాట్లాడే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు సైతం నోరు మెదపలేదని పరిస్థితి నెలకొంది. గట్టిగా మాట్లాడితే తమ కుర్చీ కిందకు నీళ్లు వస్తాయని భావిస్తున్నారు.కొద్ది రోజులుగా ఏ ఒక్కరూ ఎమ్మెల్యేలు బయటకు వచ్చి ప్రజా సమస్యల గురించి మాట్లాడిన సందర్భం లేదు. ఆ పార్టీ వ్యవహారాలకు నేతలు దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్.. పేరుకే జాతీయ పార్టీ.. కనీసం ప్రాంతీయ పార్టీ మాదిరిగా వ్యవహరించ లేదన్నది కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నమాట. రాబోయే రోజుల్లో ఆ పార్టీలో ఇంకెన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# అందినకాడికి దోచుకున్న బీఆర్ఎస్ నేతలు

మిర్యాలగూడ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజలు హర్షించే విధంగా ప్రజా పరిపాలన కొనసాగుతుందని. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. పదేళ్లు సచివాలయానికి రాని చరిత్ర కేసీఆర్ ది అయితే.. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే చరిత్ర రేవంత్ రెడ్డి అని అన్నారు.కేటీఆర్ అనే ఒక బచ్చ ,ఆరోగ్యం సరిగా లేక మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, అధికారంలోకి వస్తాం.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తరలిస్తామని పగటి కలలు కంటున్నాడని తెలిపారు. అభివృద్ధి పేరుతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందన్నారు అపార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు అందిన కాడికి దోచుకున్నారని విమర్శించారు. 60 ఏళ్ల క్రితం తాము కట్టిన నాగార్జునసాగర్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని 9వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం దుస్థితే బీఆర్ఎస్ ప్రభుత్వ దోపిడీకి నిదర్శనం అన్నారు. నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేత పై స్పందిస్తూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని.. అయినా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై కోర్టును ఆశ్రయించింది వాళ్లే కానీ తాము కాదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం నాలుగేళ్లు వెనక్కి వెళ్లిందని, తాము అధికారంలోకి రాగానే నిధుల విడుదల పర్యావరణ అనుమతుల క్లియరెన్స్ సాధించమన్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయన్నారు. ముందుగా.. నార్కట్ పల్లి అద్దంకి రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నాలుగు అండర్ పాస్ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిర్యాల గూడ రైస్ మిల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని వరద బాధితులకు 30 టన్నుల బియ్యాన్ని సహాయంగా పంపడం జరిగింది.

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఆందోళన

అసిఫాబాద్: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు టీచర్లు లేక విద్య పరంగా నష్టపోతున్నమని,ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాల నుండి 17 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళగా వారి స్థానంలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే రావడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఉపాధ్యాయులు లేకపోతే చదువులను ఎలా కొనసాగించాలని,తమ భవిష్యత్తు ఏమిటని, పాఠశాల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి ప్రధాన రహదారిపై కూర్చొని ధర్నా చేపట్టారు..వారం రోజుల నుండి ఉపాధ్యాయులు లేక తరగతులు నిర్వహించడం లేదని,పరీక్షలు కూడా వస్తున్న తరుణంలో తమకు పాఠాలు చెప్పనిదే పరీక్షల్లో ఏమి రాయాలని తమ గోడును వెళ్లబోసుకున్నారు.

తమ పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారని 17 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళగా కేవలం ఇద్దరు మాత్రమే వస్తె తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

సంబంధిత అధికారులు ఈ విషయంపై చొరవ తీసుకొని తమ భవిష్యత్తులో అంధకారంలో నెట్టకుండా త్వరగా ఉపాధ్యాయులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**